నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
7 జనవరి
2024
పేజీలు 12
# అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్




### విశ్వగురుగా భారత్‌ను నిలిపేందుకే..
# వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

- దేశాన్ని 2047లోపు అభివృద్ధి చెందిన దేశంగా నిలిపేందుకు పారదర్శకంగా కృషి
- వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా గ్రామగ్రామానికీ మోదీ గ్యారెంటీ గాడీ
- వ్యవసాయ డ్రోన్లపై స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ
- కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డా. భారతి ప్రవీణ్ పవార్

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో/కంచికచర్ల, జనవరి 6, మేజర్ న్యూస్:** వికసిత్ భారత్ సంకల్ప్ లక్ష్యాల సాధన ద్వారా అన్ని రంగాల్లోనూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి.. భారత్‌ను విశ్వ గురుగా నిలిపేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోందని కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డా. భారతి ప్రవీణ్ పవార్ అన్నారు. నందిగామ నియోజకవర్గం, కంచికచర్ల మార్కెటింగ్ యార్డు ప్రాంగణంలో జిల్లా అధికారయంత్రాంగం ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శనివారం కేంద్ర మంత్రి డా. భారతి ప్రవీణ్ పవార్.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐఈసీ) వాహనాన్ని పరిశీలించారు. ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పీఎం పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం, నెహ్రూ యువజన మిగతా 2లో

## వైసీపీకి బిగ్ షాక్!

- వారం క్రితం పార్టీలో చేరి ఇప్పుడు రాజీనామా చేసిన అంబటి రాయుడు



ప్రఖ్యాత క్రికెట్ క్రీడాకారుడు, ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన అంబటి రాయుడు శనివారం ఆపార్టీకి రాజీనామా చేశారు. దీంతో వైసీపీలో కలకలం చెల్లరేగుతోంది. అంబటి రాయుడు ఏం ఆశించి? పది రోజులు కాకముందే ఇప్పుడు ఎందుకు రాజీనామా చేశారు? అనే విషయమై రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. అంబటి గుంటూరు పార్లమెంట్ టికెట్ ఆశించి భంగపడ్డట్లు తెలుస్తోంది. పార్టీలోకి వచ్చినట్లుగా వచ్చి వెంటనే రాజీనామా చేయటం ఒక విధంగా వైసీపీకి షాక్ గానే చెబుతున్నారు. తదుపరి కార్యాచరణ వెల్లడిస్తానని కూడా అంబటి వ్యాఖ్యానించారు. గుంటూరు పార్లమెంటు పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో అంబటి రాయుడు ఇప్పటికే పర్యటించారు. 2



# అంగన్వాడీలపై.. 'ఎస్మా'

- ఎస్మా అంటే ఏమిటి ? - ఎందుకు వచ్చింది ఈ చట్టం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** తమ డిమాండ్లను పరిష్కారించాలని కోరుతూ గత 26 రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలపై ఏపీ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సమ్మెను నిషేధిస్తున్నట్లు అందులో పేర్కొంది. అంగన్వాడీలను అత్యవసర సర్వీసుల కిందకి తీసుకొస్తూ జీవో నెంబర్ 2 విడుదల చేసింది. దీని ప్రకారం ఆరు నెలలపాటు సమ్మెలు, నిరసనలు నిషేధిస్తున్నట్లు స్పష్టం చేసింది. మరోవైపు సమ్మె చేసిన కాలానికి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల వేతనంలో కోత విధించింది. సుమారు రూ.3,450 తగ్గించి.. రూ.8,050 వేతనాన్ని వారి ఖాతాల్లో జమచేసింది. మిగతా 2లో...

# 9 నుండి భాగీ దారి



- విజయవాడలో 19న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ
- 10 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమా లు ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** విజయవాడ నగరంలోని స్వరాజ్ మైదాన్ వద్ద 125 అడుగుల డా. బి. ఆర్. అంబేడ్కర్ విగ్రహాన్ని 19న ఆవిష్కరించే కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జనవరి 9 నుండి 18 వ తేది వరకు జన్ భాగిదారి కార్యక్రమం క్రింద జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాలు విజయవంతం అయ్యేటట్లు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జన్ భాగిదారి కార్యక్రమాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 9 వ తేది నుండి 18వ తేది 2లో..

# పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి

### ఎంపీ కేశినేని నాని

### ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



**చందర్లపాడు జనవరి 6 మేజర్ న్యూస్ :** గ్రామంలో ఎంపీ లాడ్స్ నిధులు రూ.25 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎంపి కేశినేని నానితో కలిసి ప్రారంభించారు. మిగతా 2లో...

# విశ్వగురుగా భారత్‌ను నిలిపేందుకే.. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రం-పై భారత్ వాలంటీర్స్ రిజిస్ట్రేషన్, గ్రామీణ నీటి సరఫరా-జల్ జీవన్ మిషన్, పీఎం జీవన జ్యోతి బీమా యోజన, పీఎం కౌశల్ వికాస్ యోజన తదితరాలకు సంబంధించిన స్టాళ్లను సందర్శించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేయించారు. నవభారత నిర్మాణంలో అమృతకాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఔన్నత్యంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సందేశాన్ని, కేంద్ర ప్రభుత్వ విజయాలు, అగ్రీ డ్రోన్‌లకు సంబంధించిన లఘు చిత్రాలను ప్రదర్శించారు. మేరీ కహానీ మేరీ జుబానీలో పీఎం కిసాన్‌పై బి.శేషయ్య, పీఎం జేవీవైపై కట్టా మెర్సీ, పీఎం పోషణ్ అభియాన్‌పై జె.ప్రణీత ఇలా వివిధ పథకాల లబ్ధిదారులు పథకాల ద్వారా తాము పొందిన ప్రయోజనంపై తమ మనోగతాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు మెగా చెక్‌లతో పాటు ఉజ్వల గ్యాస్ కనెక్షన్, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డు, కిసాన్ క్రెడిట్ కార్డు తదితరాలను కేంద్ర మంత్రి డా. భారతి ప్రవీణ్ పవార్ అందించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి డా. భారతి ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకతతో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధానమంత్రి విశేష కృషిచేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే దేశవ్యాప్తంగా నవంబర్ 15 నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరుగుతోందన్నారు. పథకాలు లబ్ధిదారులందరికీ అందాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా మోదీ గ్యారెంటీ గాడీ గ్రామగ్రామానికీ వెళుతోందన్నారు. అర్హులెవరైనా ఉంటే వారిని వెంటనే నమోదు చేయించుకొని, పథకం అందేలా చేస్తున్నట్లు వివరించారు. ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం కిసాన్ తదితర పథకాలకు సంబంధించి ఊరూరా అవగాహన కల్పించి.. పరిపూర్ణంగా పథకాల ఫలాలు అందేలా చూస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలకు ఇప్పటివరకు 61 వేల మందికిపైగా హాజరై పథకాలపై అవగాహన పెంపొందించుకున్నట్లు తెలిపారు. వీరిలో 34 వేల మంది మహిళలే ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్య శిబిరాల ద్వారా 37 వేల మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో మహిళలు కీలక భాగస్వామ్యాన్ని పెంచేలా కిసాన్ డ్రోన్‌లపై స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వారికి రాయితీపై డ్రోన్‌లను



అందించనున్నామన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించే ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీని ప్రణాళికాయుతంగా, లక్ష్యాలకు అనుగుణంగా గ్రామస్థాయి యంత్రాంగంతో చేపట్టి, పూర్తిచేయాలని కోరారు. వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని.. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌నూ అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో అందరం భాగస్వాములై భారత్‌ను అన్ని రంగాల్లో నెం.1గా నిలిపేందుకు కృషిచేద్దామంటూ కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్ పవార్ పిలుపునిచ్చారు.

**అంతర్జాతీయంగా బ్రాండ్ ఇండియాకు గుర్తింపు: ఎంపీ కేశినేని శ్రీనివాస్**

విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) మాట్లాడుతూ ఎక్కడో పట్టణ ప్రాంతాల్లో జరిగే ఇలాంటి కార్యక్రమాలు కంచికచర్ల వంటి గ్రామాల్లోనూ జరుగుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. తనకు సొంతింటి కల సాకారమైందని.. ఉచితంగా శస్త్రచికిత్స చేయించుకున్నానని.. ఇలా వివిధ పథకాల లబ్ధిదారులు కార్యక్రమంలో భాగంగా చెబుతుంటే చాలా ఆనందంగా ఉందన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 360 డిగ్రీ డెవలప్‌మెంట్ విధానంతో ముందుకెళ్తూ దేశాభివృద్ధికి కృషిచేస్తున్నారన్నారు. బ్రాండ్ ఇండియాకు అంతర్జాతీయంగా గుర్తింపు తెస్తున్నారని.. ఇందుకు జీ20 సదస్సు అనంతరం దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు బ్రెజిల్ వ్యాపారవేత్తల బృందం చార్టర్ ఫ్లయిట్‌లో వచ్చిన ఉదంతం మంచి ఉదాహరణ అని ఎంపీ కేశినేని పేర్కొన్నారు.

నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ఫలాలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు చేరవేయడంలో గ్రామ, వార్డు వాలంటీర్, సచివాలయ వ్యవస్థలు కీలకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పీఎం ఆయుష్మాన్ భారత్, డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా లభిస్తోందన్నారు. ముఖ్యమంత్రి అమలుచేస్తున్న పథకాల ద్వారా మహిళలకు అధిక లబ్ధి చేకూరుతోందని.. మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు రైతులకు వన్‌స్టాప్ సర్వీస్ సెంటర్‌గా మంచి సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. నందిగామకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే జగన్మోహనరావు తెలిపారు.

**ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాల విజయవంతానికి కృషి జేసీ డా. పి.సంపత్ కుమార్**

జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్కరూ పథకం అందకుండా ఉండిపోకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం గత నవంబర్ 15న వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించిందని అన్నారు. జిల్లాలో 288 గ్రామీణ ప్రాంతాలకు గాను ఇప్పటికే 202 ప్రాంతాల్లో కార్యక్రమాలు పూర్తయినట్లు తెలిపారు. ఇదే విధంగా అర్బన్ ప్రాంతాల్లో 51చోట్ల కార్యక్రమాలను పూర్తిచేసినట్లు వెల్లడించారు. జిల్లాలో మూడు ప్రత్యేక ప్రచార వాహనాల ద్వారా ప్రజలకు పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. 2047లోపు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా చూడాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. అదే విధంగా టాప్-3 ఆర్థిక వ్యవస్థల్లో దేశాన్ని చేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందుతున్నాయన్నారు. ఆధార్ నమోదు శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, కిసాన్ డ్రోన్లు తదితరాలపైనా జాయింట్ కలెక్టర్ వివరించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) స్టేట్ ప్రోగ్రామింగ్ మేనేజర్ డా. డి.వెంకట రవికిరణ్, ఎన్‌హెచ్ఎం సీఏవో గణపతి రావు, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డా. టి.రమేష్, నందిగామ ఆర్‌డీవో పి.సాయిబాబు, ఎంపీపీ షేక్ మాలక్ బషీర్, జెడ్‌పీటీసీ వేల్పుల ప్రశాంతి, సర్పంచ్ వేల్పుల సునీత, డీపీవో జయచంద్రగాంధీ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణెమ్మ, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా. జె.సుమన్, ఎల్‌డీఎం కె.ప్రియాంక, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు హాజరయ్యారు.

## అంగన్వాడీలపై 'ఎస్మా'

(మొదటిపేజీ తరువాయి)

**అసలేమిటీ 'ఎస్మా'?**

'ఎస్మా' అనేది 'ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్'కు సంక్షిప్త రూపం. ఇది సమ్మెలు, హర్తాళ్లు వంటి సందర్భాల్లో ప్రజల దైనందిన జీవనానికి ఇబ్బంది కలగకుండా.. కొన్ని రకాల అత్యవసర సేవల నిర్వహణ అవిచ్ఛిన్నంగా కొనసాగేలా చూసేందుకు 1981లో రూపొందించిన చట్టమిది. అత్యవసర సేవలు అందించే ఉద్యోగులు తమ విధులకు హాజరు కాకుండా ఆయా సేవలకు విఘాతం కలిగేలా సమ్మెలోకి దిగితే.. జనజీవనానికి ఇబ్బంది కలగకుండా చూసేందుకు ప్రభుత్వానికి ఈ చట్టాన్ని ప్రయోగించే అధికారం ఉంటుంది.

**ఎందుకొచ్చింది చట్టం?**

1980లలో కార్మిక సంఘాల నిరసనలతో దేశం అట్టుడికి పోయింది. ముఖ్యంగా కార్మిక చట్టాల్లో కొన్ని మార్పులు తేవాలన్న ప్రభుత్వ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలన్నీ ఉద్ధృత స్థాయిలో ఉద్యమించాయి. 1981లో కార్మిక సంఘాలు పార్లమెంట్ ముందు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టాయి. దేశవ్యాప్తంగా పరిశ్రమలన్నింటా పెద్ద ఎత్తున సార్వత్రిక సమ్మె కూడా చేయాలని పిలుపునిచ్చారు. క్రమంగా ఈ ఉద్యమం తీవ్రరూపం దాలుస్తున్నట్లు గుర్తించిన ప్రభుత్వం.. తొలుత 12 పరిశ్రమల్లో సమ్మెను నిషేధిస్తూ 'ఎస్మా' ఆర్డినెన్స్‌ని తీసుకొచ్చింది. ఆ తర్వాత ఈ ఆర్డినెన్స్ స్థానంలో 'ఎస్మా' చట్టం తీసుకొచ్చింది.

**ఎస్మాను ఉల్లంఘిస్తే ఏం జరుగుతుంది?**

ఎస్మా నిబంధనలను అతిక్రమించి సమ్మెకు దిగినట్లు ఎవరిపైనైనా బలమైన అనుమానం ఉంటే.. నేరశిక్షాస్మృతి(సీఆర్‌పీసీ)తో సంబంధం లేకుండానే.. పోలీసు అధికారులు వారెంట్ లేకుండానే అరెస్టు చేయొచ్చు. ఎస్మా నిబంధనలకు విరుద్ధంగా సమ్మె ప్రారంభించే, పాటించే ఉద్యోగులను డిస్మిస్ చేయడంతో సహా వివిధ రకాల క్రమశిక్షణా చర్యలూ చేపట్టవచ్చు. సమ్మెలో పాల్గొంటున్న వారికి, వారిని ప్రోత్సహిస్తున్న వారికి కూడా జైలు శిక్ష, జరిమానా, లేదా రెండూ విధించవచ్చు. ఈ సహకారం అందించేవారూ శిక్షార్హులే!

## 9 నుండి భాగీ దారి కార్యక్రమ నిర్వహణ

(మొదటిపేజీ తరువాయి)

వరకు జన్ భాగిదారి కార్యక్రమం నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి కమిటీ ని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ జిల్లా స్థాయి కమిటీ లో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, సంయుక్త కలెక్టర్ మెంబర్ కన్వీనర్ గా, జిల్లా పంచాయితీ అధికారి, మున్సిపల్ కమిషనర్, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, మెప్మా, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్లు, జిల్లా విద్యాశాఖాధికారి మెంబర్లు గా వుంటారన్నారు. జనవరి 9 నుండి 18 వ తేదీ వరకు పది రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో రోజువారీగా ప్రభుత్వం సూచించిన విధంగా కార్యక్రమాలు నిర్వహించాల్సి వుందన్నారు. ఇందులో భాగంగా స్కూల్ విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, క్విజ్, చర్చాగోష్ఠి కార్యక్రమాలపై పోటీలు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాల వద్ద సుందరీకరణ పనులు చేపట్టి విగ్రహానికి పూలమాలలు వేయడం, ప్రజలతో భారత రాజ్యాంగ ప్రియాంబల్ ప్రతిజ్ఞ చేయించడం చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలో డా.బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. సామాజిక న్యాయం అంశంపై భారీఎత్తున మానవహారాలు ఏర్పాటు చేయడం, రేడియో, ఎఫ్. ఎం ఛానల్, వీడియో బ్రాడ్ కాస్టింగ్, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం, ముఖ్యకూడళ్లలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 7 వ తేది నుండి 11 వ తేది లోపు సచివాలయ స్థాయిలో స్థానిక ప్రజలతో సచివాలయాల్లో ఏర్పాటు చేసిన డా. బి. ఆర్. అంబేద్కర్ ఫోటో కు పూలమాల వేసి వారి అడుగుజాడల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేపట్టవలసి వుంటుందని తెలిపారు. జన్ భాగిదారి కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించి విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ, మెప్మా ప్రాజెక్టర్ డైరెక్టర్లు హరిహరనాథ్, వెంకటనారాయణ, డీడీ సాంఘీక సంక్షేమ శాఖ మధుసూధన రావు, డిఈఓ శైలజ, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కే.లక్ష్మీశివజ్యోతి పాల్గొన్నారు.

## వైసీపీకి బిగ్ షాక్!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**



ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల ముంగిట వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. ప్రముఖ క్రికెటర్, కాపు సామాజికవర్గానికి చెందిన అంబటి రాయుడు ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల ముంగిట వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. ప్రముఖ క్రికెటర్, కాపు సామాజికవర్గానికి చెందిన అంబటి రాయుడు ఆ పార్టీకి రాజీనామా చేశారు. కొద్ది రోజుల క్రితమే ఆయన వైసీపీలో చేరారు. ఇంతలోనే ఆ పార్టీకి రాజీనామా చేయడం కలకలం రేపుతోంది.ఈ మేరకు అంబటి రాయుడు తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. త్వరలోనే తన తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నానని వెల్లడించారు.క్రికెట్ లో బ్యాట్ విడిచిపెట్టిన ఓ దిగ్గజం కాగా ఇటీవల కాలంలో కాపు సామాజికవర్గానికి చెందినవారి పై వైసీపీ దృష్టి సారించింది. ఇందులో భాగంగా కొద్ది రోజుల క్రితమే అంబటి రాయుడును సీఎం వైఎస్ జగన్ పార్టీలో చేర్చుకున్నారు. ఆయనను గుంటూరు లోక్ సభ నియోజకవర్గం లేదా పొన్నూరు అసెంబ్లీ నుంచి పోటీ చేయిస్తారని టాక్ నడిచింది. ఇందుకు తగ్గట్టే అంబటి రాయుడు కూడా గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మేడికొండూరు, తెనాలి, ఫిరంగిపురం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రభుత్వ స్కూల్ పిల్లలతో మధ్యాహ్న భోజనం చేశారు. రైతు భరోసా కేంద్రాలను పరిశీలించి వాటి పనితీరును మెచ్చుకు న్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయని ప్రశంసించారు. క్రికెట్ లో.. పాలిటిక్స్ లో గతంలోనూ అంబటి వైసీపీలో చేరకముందు కూడా అంబటి రాయుడు సోషల్ మీడియాలో వైసీపీకి అనుకూలంగా పలు పోస్టులు చేశారు. ఈ నేపథ్యంలోనే అంబటి రాయుడును వైసీపీలోకి ఆహ్వానించారు. దీంతో ఆ పార్టీ అధినేత జగన్ సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. గతంలో ఐపీఎల్ లో అంబటి రాయుడు చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ తదితర జట్ల తరఫున ఆడారు. అంతేకాకుండా భారత క్రికెట్ టీమ్ లోనూ చోటు దక్కించుకున్నారు. ఇటీవల ఆయన అన్ని రకాల క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్టు ప్రకటించారు. అంబటి రాయుడు రాజీనామాకు రెండు కార ణాలు ఉన్నాయని అంటున్నారు. గుంటూరు ఎంపీ సీటును ఈసారి నరసరావుపేట ఎంపీగా ఉన్న లావు శ్రీకృష్ణదేవరాయలుకు ఇస్తారని సమాచారం. అలాగే పొన్నూరు అసెంబ్లీ నుంచి ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న కేంద్ర మాజీ మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అల్లుడు కిలారి రోశయ్య మరోసారి పోటీ చేస్తారని చెబుతున్నారు. గుంటూరు ఎంపీ సీటును కృష్ణదేవరాయలుకు, పొన్నూరు సీటును కి కిలారికి కేటాయించడంతో అంబటి అసంతృప్తికి గురై వైసీపీకి రాజీనామా చేసినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి..

## పార్టీలకతీతంగా నియోజక అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

రూ.40 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రం(గోడౌన్) ను ప్రారంభించిన డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కేశినేని నానిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి ఇప్పటికీ రూ.10 కోట్లను కేటాయించిన కేశినేని నానికి నియోజకవర్గ ప్రజల తరపున డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో మంచినీటి ట్యాంకర్లు, రక్షిత ఓవర్ హెడ్ ట్యాంకులు, కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాలు, స్మశాన వాటిక ప్రహరీ గోడలు ఇలా అనేక అభివృద్ధి పనులకు.. ఎప్పుడు అడిగినా ఎంపీ నిధులను కేశినేని నాని కేటాయించారనీ ఎమ్మెల్యే తెలిపారు.నందిగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే.. చిత్తశుద్ధితో, సంకల్పంతో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఎంపీ నిధులను అడిగేవారు.. నా వంతు బాధ్యతగా అభివృద్ధి కోసం ఎంపీ నిధులను కేటాయించాను అని కేశినేని నాని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని,కేశినేని నానిలను శాలువాతో సత్కరించిన చందర్లపాడు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటి నేత్ర వైద్యశాల సేవలు ప్రారంభం



**గుంటూరు, జనవరి 6, మేజర్ న్యూస్ :** గొలుసు ప్రైవేట్ నేత్ర సంరక్షణ హాస్పిటల్స్ కలిగిన ప్రముఖ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాలలు వారు తమ 46వ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాలను గుంటూరులో ఈరోజు ప్రారంభిస్తున్నట్లు సగర్వంగా ప్రకటించారు. ఆం.ప్ర. లోని నరసరావు పేట జిల్లాలోని పేరొందిన నేత్ర సంరక్షణా వైద్యులు డాక్టర్ ఏఏవీ.రామలింగారెడ్డి భాగస్వామ్యంతో ఈ సెంటర్ ప్రారంభించారు. 2021లో డాక్టర్ ఏఏవీ.రామలింగారెడ్డి మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాలలు వారి సహకారంతో జాయింట్ వెంచరుగా "డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సివిజన్ నేత్ర వైద్యశాల" ప్రారంభించారు తదుపరి ఆనతికాలంలోనే మాచర్లలో ప్రారంభించారు. ఇప్పుడు గుంటూరు లో ప్రారంభమైన హాస్పిటల్ మూడవది. ఈరోజు గుంటూరులో ప్రారంభమైన ఈ నేత్ర వైద్యశాల ఒక గొప్ప మైలురాయిని సుచిస్తున్నాది, ఇది మ్యాక్సివిజన్ ప్రత్యేక జాయింట్ వెంచర్ మోడల్ హాస్పిటల్స్ విజయానికి నిదర్శనం. మ్యాక్సివిజన్ వారు ఇప్పుడు నాలుగు రాష్ట్రాలలో మొత్తము 46 గ్రూపు హాస్పిటల్స్ కలిగి ఉన్నది. ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మ్యాక్సివిజన్ 6 హాస్పిటల్స్ కలిగి ఉంది, ఈ ఏడాది ఒంగోలు, తెనాలి, విజయనగరం, రాజమండ్రి, కాకినాడ, అనంతపురం, తిరుపతి, నెల్లూరు నగరాలలో మరో 8 హాస్పిటల్స్ ప్రారంభించు ప్రతిపాదనలు కలిగి ఉన్నాది. క్రష్టంలో ఈ విధమైన విస్తరణ మ్యాక్సివిజన్ బ్రాండును, ఉనికిని పటిష్టం చేస్తుంది, తమ హాస్పిటల్స్ ద్వారా ప్రపంచ స్థాయి వైద్యసేవలు అందించుటలో సహకారం అందిస్తుంది. డాక్టర్ ఏఏవీ..రామలింగారెడ్డి సారధ్యంలో నరసరావు పేట లోని సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాల నేత్ర సంరక్షణా సేవలో అందించుటలో ఈ ప్రాంతంలో గొప్ప నేత్ర వైద్యశాలగా ప్రతిష్టాత్మకమైన ఎన్ఏబీహెచ్ వారి గుర్తింపు పొంది ఒక ప్రత్యేకతను కలిగి ఉన్నది. ఈ హాస్పిటల్ రోగులకు అత్యున్నతమైన స్థాయి సంరక్షణ, భద్రతా సేవలకు కట్టుబడి చికిత్సలు అందిస్తుంది అనటానికి ఈ గుర్తింపు నిదర్శనం. ఈ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాల, నరసరావు పేట నేత్ర వైద్యానికి సంబంధించిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగి, క్యాటరాక్ట్ (కంటి శుక్లాలు) శస్త్రచికిత్సలు, గ్లాకోమా, కార్నియా, పిల్లల నేత్ర సంరక్షణ, ఓక్యులోప్లాస్టీ వంటి చికిత్సలను అందిస్తున్నాది. ఈ జాయింట్ వెంచర్, డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సివిజన్ నేత్ర వైద్యశాలలో సుమారు 10 సంవత్సరాల అనుభవం కలిగిన 6 గురు సూపర్ స్పెషాలిటీ సర్జన్లు పనిచేస్తున్నారు. ఇక డాక్టర్ రామలింగారెడ్డి ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుండి ఉత్తీర్ణత పొంది గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలకు కంటి చికిత్సలు అందిస్తూ, ఇప్పటివరకు లక్షలాది కంటి శస్త్రచికిత్సలు చేసి ప్రఖ్యాత సర్జన్ గా పేరుపొందారు. మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాలలు కలయిక వలన డాక్టర్ రామలింగా రెడ్డి తమ తమ విశిష్టమైన సేవలను, నిపుణులైన స్పెషలిస్టుల బృందం సేవలను మాచర్ల, గుంటూరు నగరాలకు విస్తరించుటకు తోడ్పడినది. ఇంకనూ ఈ ఏడాది తమ వైద్య సేవలను ఒంగోలు, తెనాలి పట్టణాలకు, ప్రకాశం జిల్లాలోని ఇతర అనుకూలమైన ప్రాంతాలకు విస్తరించాలనే యోచనలో ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జీఎస్ కె వేలు, ప్రమోటర్, చైర్మన్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాలలు వారు మాట్లాడుతూ " ఈ అనుబంధం పట్ల అత్యంత సంతోషాన్ని ప్రకటించారు. డాక్టర్ రామలింగా రెడ్డితో భాగస్వామ్యం అద్భుతమైన ఆధునిక నేత్ర చికిత్సా సేవలు అందించుటకు తోడ్పడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అంతటా మా మ్యాక్సివిజన్ అత్యున్నత నేత్ర వైద్యసేవలు విస్తరించుట అన్ని వర్గాలకు అందించుట అనే లక్ష్యానికి ఈ కలయిక సహకరిస్తుంది అన్నారు. మా మ్యాక్సివిజన్ మాచర్ల, గుంటూరు నగరాలలో వ్యూహాత్మకమైన విస్తరణకు మేము చాల సంతోషిస్తున్నాము. మా బృందానికి ఎంతో అనుభవాన్ని, అంకితభావాన్ని డాక్టర్ ఏఏవీ.. రామలింగారెడ్డి అందించారు, మేము కలసికట్టుగా ఆంధ్రప్రదేశ్లో నేత్ర సంరక్షణను ఉన్నత స్థాయికి పెంపొందించుటకు కృషి చేస్తామని ఈ సందర్భంగా మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాల ముఖ్య కార్యనిర్వహణాధికారి సుదీర్ వీఎస్ తెలిపారు. మాక్సివిజన్ మొదటి భాగస్వామి డాక్టర్ శరత్ బాబు చిలుకూరి ప్రస్తుత గ్రూపు చీఫ్ మెడికల్ డైరక్టర్ 2019 లో మాక్సివిజన్ జేవీతో కలసి మొదటి హాస్పిటల్ వరంగల్ లో ప్రారంభమై నేటికి 11 సెంటర్లకు ఎదిగినది. గుంటూరు ప్రారంభోత్సవంలో గౌరవ అతిధిగా డాక్టర్ శరత్ మాట్లాడుతూ ' మాక్సివిజన్ కు నేను మొదటి భాగస్వామి కావటం గర్వంగా ఉంది అన్నారు. ఈ మాక్సివిజన్ మోడల్ తో నా పురోగతి ఎందరో ఇతర విశ్వసనీయ భాగస్వాములకు స్ఫూర్తిదాయకం అయ్యింది అన్నారు. ఈనాడు మాక్సివిజన్ కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, గుజరాత్, కేరళ రాష్ట్రాలలో ఆరుగురు భాగస్వాములను కలిగి ఉండటం సంస్థకు గర్వకారణం. ఈ అభివృద్ధి పథంలో నేను కూడ భాగమైనందుకు గర్విస్తున్నాను అన్నారు. డాక్టర్ రామలింగారెడ్డి విశిష్ట గౌరవనీయ శాస్త్ర చికిత్సా నిపుణులు గుంటూరు ప్రాంతవాసులకు కంటిశుక్లాలకు సంబందించి ఉత్తమ శాస్త్ర చికిత్సలు, ఇతర నేత్ర సంరక్షణా చికిత్సలు అందించుటకు గుంటూరు సెంటర్ ప్రారంభించటం అభినందనీయం అన్నారు. డాక్టర్ రామలింగారెడ్డి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఆప్థాల్మిక్ సొసైటీకి అధ్యక్షులుగా ఉన్నారు. ఈ జాయింట్ వెంచర్ లో దేనికైనా ఆయనకు నా మద్దతు ఉంటుందని తెలిపారు. డాక్టర్ రామలింగా రెడ్డి మ్యాక్సివిజన్ నేత్ర వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏఏవీ.రామలింగా రెడ్డి, మాట్లాడుతూ "మాక్సివిజన్ నేత్ర వైద్యశాల భాగస్వామ్యంతో ఎంతో ప్రేరణ పొందినట్లు చెప్పారు. ఈ సహకారం వలన మాక్సివిజన్ ఆధునిక వనరులతో స్థానిక నైపుణ్యం జోడించి ఈ ప్రాంతంలో ప్రజలకు నేత్ర సంరక్షణ సేవలను అభివృద్ధి పరిచే అవకాశం కలిగినట్లు పేర్కొన్నారు. సమగ్రమైన కారుణ్యత నిండిన నేత్ర సంరక్షణ సేవలు మా భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి పరచుటలో నిమగ్నమై ఉన్నాము అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కేరళ అంతటా 46 పైగా హాస్పిటల్స్ ద్వారా భారతదేశ అంతటా ఉత్తమ నాణ్యమైన నేత్ర సంరక్షణా సేవలు అందించుటకు మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాల విస్తరణకు నిరంతరం కృషి చేస్తుంది అన్నారు.

## బంగూర్‌తో శ్రీ సిమెంట్ కొత్త బ్రాండ్ గుర్తింపు




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద సిమెంట్ తయారీదారుల్లో ఒకటైన శ్రీ సిమెంట్ లిమిటెడ్, దాని కార్పొరేట్ బ్రాండ్ గుర్తింపును పునరుద్ధరించినట్లు ప్రకటించింది. 'బంగూర్'ను మాస్టర్ బ్రాండ్‌గా బహుళ బ్రాండ్ ఆఫర్లను అందించనుంది. కొత్త బంగూర్ బ్రాండ్ గుర్తింపు బిల్డ్ స్మార్ట్ ఆలోచనపై ఆధారపడింది బంగూర్ మాస్టర్ బ్రాండ్, కొత్త ప్రకటనల ప్రచారంతో ఆవిష్కరించబడింది, ప్రముఖ బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ బ్రాండ్ ప్రచారకర్తగా ఇది రూపొందించబడింది. ఈ సందర్భంగా సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ అఖారీ మాట్లాడుతూ, మాస్టర్ బ్రాండ్‌గా 'బంగూర్'ని విడుదల చేయడం, కస్టమర్ సెంటిమెంట్లు, పెరుగుతున్న ఆకాంక్షలకనుగుణంగా సమకాలీకరించబడిందని అన్నారు.

## తూడు, కుర్రపుడేక్కు నిర్మూలించడంలో విఫలం

### ప్రభుత్వంపై మండిపడుతున్న ప్రజలు, ఆక్వా రైతులు





**నందివాడ మేజర్ న్యూస్:** నందివాడ మండలం పోలుకొండ గ్రామంలో సాగు,తాగు నీటి కష్టాలను తీర్చలేని ప్రభుత్వం పై ఆక్వా రైతులు ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. చంద్రయ్య కాలువ రెగ్యులేటర్ దగ్గర నుండి చంద్రయ్య కాలువలో తూడు,గుర్రపు డెక్కుని నిర్మూలించడానికి ప్రభుత్వం లక్షల్లో వెచ్చిస్తున్నా ఫలితం మాత్రం శూన్యం అని పోలుకొండ ప్రజలు, ఆక్వా రైతులు అంటున్నారు. చంద్రయ్య కాలువ దిగువన తూడు, గుర్రపు దేక్కు అధికంగా మేట వేయడంతో దిగువకు సాగునీరు అందక ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులు అరోపిస్తున్నారు. గతంలో నవంబర్ నెలలో ఈ తూడు,గుర్రపుడెక్కు తొలగించుటకు తూతూ మంత్రంగా మందు పిచికారి చేసి కాంట్రాక్టర్లు చేతులు దులుపుకున్నారని రైతులు వాపోతున్నారు. ఇలాగే గత వర్షాకాలంలో కొన్నిచోట్ల కాలువల్లో మేట వేసిన తూడు,గుర్రపుడేక్కును సకాలంలో తొలగించక కొన్ని వేల ఎకరాలు నీట మునిగాయని స్థానిక రైతులు గుర్తుచేస్తున్నారు. నీటమునిగిన వరిసాగుతో రైతులు నానా రకాలుగా ఇబ్బందులు పడ్డారన్నారు. అటువంటి ఇబ్బందులు ఆక్వా రైతులకు వస్తే తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి చంద్రయ్య రెగ్యులేటర్ దిగువన కాలవలో అధికంగా మేటవేసిన తూడు, గుర్రపుడెక్కు తొలగింపుపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## కునికినపాడులో గడపగడపకు మన ప్రభుత్వం



**కంచికచర్ల జనవరి 6 మేజర్ న్యూస్ :** జగనన్నకే ప్రజా మద్దతు మరోసారి రానున్నది జగన్ ప్రభుత్వమే అని నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అన్నారు. శనివారం మండలంలోని కునికనిపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే నిర్వహించారు దీనిలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్ లను శాసనసభ్యులు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకే ముఖ్యమంత్రి వైయస్ జగన్ గడపగడపకు –మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. జగనన్న పాలనలో ప్రజలంతా సంతోషంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి, వారి ఇళ్ల వద్దకే వెళ్లి పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వాల పాలనలో ఎమ్మెల్యేగా గెలిచిన ఏ ప్రజాప్రతినిధి కూడా అధికారంలో ఉండగా ప్రతి గడపకు వెళ్లి ప్రజలను పలకరించిన దాఖలాలు లేవని అన్నారు కేవలం ఎన్నికల అప్పుడు మాత్రమే ప్రజల ముందుకు వెళ్లే వారిని ఆ విధానానికి స్వస్తి పలకటం జరిగిందన్నారు. ప్రతి ఎమ్మెల్యే కూడా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పాలన తీరును వారికి వివరించడం జరుగుతుందన్నారు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగామన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూపకల్పన చేశారు అన్నారు. అటువంటి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా అంగన్వాడీల నిరసన కార్యక్రమం




**జగ్గయ్యపేట, జనవరి 6 మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) యూని యన్ ఆధ్వర్యంలో 26 వరోజు రోజు శనివారం పట్టణంలోని తహసిల్దార్ కా ర్యాలయం వద్ద అంగన్వాడిలు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా అంగ న్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు 26వ రోజున గుర్తు చేస్తూ 26 అంకెతో నిరసన తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ కూడలిలోని ఎస్మా చట్టం పతులను అంగన్వాడీలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. అంతకుముందు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, ఎస్ నాగమణి, బి రాము, కోటా కృష్ణ, రాంప్రసాద్, రావెళ్ళ శేషు, ఎస్ రామనాథం, పి శ్రీనివాసరావు లక్ష్మీనారాయణ అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారిపై జీవో నెంబర్ 2 ఎస్మా చట్టం ప్రయోగించడం దారుణం అన్నారు. ఎస్మా చట్టం ప్రయోగించిన ప్రభుత్వాలు ఏది బాగుపడలేదని, ఆ తర్వాత ఎన్నికల్లో ఆ ప్రభుత్వాలు ప్రతిపక్షంలో ఉన్నాయన్నారు. గతంలో తమిళనాడు ప్రభుత్వం జయలలిత, తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ఎస్మా చట్టాన్ని ప్రయోగించి ఆ తర్వాత ప్రతిపక్షంలో ఉన్నారని గుర్తు చేశారు. వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అములు చేయాలని, సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని లేని పక్షంలో అంగన్వాడీల ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు మధుకుమారి, అంజమ్మ, విశాలాక్షి, సువర్చల, రత్నకుమారి, లక్ష్మీ, మేరి, లీల జానమ్మ, ఉమారాణి, ఖాజాబి, హసీనా తదితరులు పాల్గొన్నారు..



## మానసిక ఉల్లాసం, శరీర ధారుఢ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగం

**జగ్గయ్యపేట జనవరి 6 మేజర్ న్యూస్ :** పట్టణంలో గల విజ్ఞాన్ హై స్కూల్‌లో శుక్రవారం ప్రారంభమైన ఆటల పోటీలు రెండవ రోజు శనివారం కూడా అత్యంత ఉత్సాహంతో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్, స్కూల్ సెక్రటరీ / కరస్పాండెంట్ తన్నీరు నాగేశ్వరరావు, స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి పర్యవేక్షణలో జరిగాయి. క్రీడా ప్రాంగణాన్ని సందర్శించిన తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ నిత్యం చదువుతో ఒత్తిడిలో ఉండే విద్యార్థులకు ఈ ఆటలు మానసిక ఉల్లాసం ఇవ్వటంతో పాటు శారీరక ధారుఢ్యాన్ని ఇస్తాయని, నాయకత్వ లక్షణాలు పెంచుతాయని, ఓడిన వారు క్రుంగిపోకుండా ఓటమి నేర్పిన అనుభవంతో గెలుపు కోసం కష్టపడాలని, గెలుపు ఓటములు ముఖ్యం కాదని, క్రీడా స్ఫూర్తి కలిగి ఉండటం ప్రధానమని, ఆయన తెలిపారు. ఈ క్రీడలలో గెలుపొందిన విజేతలకు జనవరి 26 రిపబ్లిక్ డే రోజున బహుమతులు ప్రధానం చేయటం జరుగుందని స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి తెలిపారు.



## ఎంఏ ఖాజ కుటుంబ సభ్యులను ఎంపీ నాని పరామర్శ

**నందిగామ, జనవరి 6, మేజర్ న్యూస్:** పట్టణంలోని నేటి దినపత్రిక సూర్య స్టాఫ్ రిపోర్టర్, మాజీ మున్సిపల్ కో అప్టేట్ కౌన్సిలర్ ఎంఏ ఖాజా తల్లి జమీలున్ ఇటీవల మృతి చెందడంతో నేడు నందిగామ పట్టణంలోని వారి స్వగృహానికి వెళ్లిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని(శ్రీనివాస్) కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న ఖాజా సోదరుని కుమారుడు అసిస్టెంట్ మేనేజర్ అబ్దుల్ హలీంని పరామర్శించిన నాని అతని ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కేశినేని నాని అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గత 18 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఏ.పి. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి అన్నారు. సమ్మె చేస్తున్న వారి సమస్యలను పట్టించుకోకుండా ఎస్మా ప్రకటించడం ముఖ్యమంత్రి విధానం ఏంటో తెలియజేస్తుంది అన్నారు.

## దానాల్లో గొప్పదానం అన్నదానం



**పెడన, మేజర్ న్యూస్ :** బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమం నేడు 38వ రోజు నిర్వహిస్తున్నా మని ఉచిత భోజన కార్యక్రమాన్ని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద్ ప్రసాద్ ఆర్థికసౌజన్యంతో ఈరోజు నిర్వహించడం జరిగిందని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ టి. శ్రీను బాబు తెలిపారు ఈ మేరకు కళాశాల విద్యార్థులకి మధ్యాహ్న భోజన వసతి కల్పించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద్ ప్రసాద్ ఇచ్చేశారని అన్నారు ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి మంచిమార్కులతో విజయం సాధించాలని తద్వారా కళాశాలకి మీ కుటుంబాలకి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం లైబ్రరీసైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి మాట్లాడుతూ ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు మన కళాశాల విద్యార్థులను అక్కున చేర్చుకున్న ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రతినిధులకు పేరుపేరునా కళాశాల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు కాలెపు సూరిబాబు,ఆకురాతి జనార్ధన్, తాళ్ల బాలాజీ,బళ్ల సాంబశివరావు, కడి శంకర్రావు, ఆశపు సముద్రేశ్వరరావు, కళాశాల కళాశాల లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి. నాగరవి,విజయ్,రాజ్యలక్ష్మి,గంగాధర్, మధులత, విద్యార్థులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు



**గుడివాడ, మేజర్ న్యూస్ :** తమ సమస్యలను పరిష్కరించాలంటూ సమ్మె చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు గుడివాడ పురపాలక సంఘ కార్యాలయాన్ని శనివారం ముట్టడించారు. కార్యాలయ ప్రధాన గేటు ముందు కూర్చుని కార్మికులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సీఎం జగనన్న మా కష్టాలు పట్టించుకోకపోయినా, మీరైనా దారి చూపండంటూ మహాత్మా గాంధీ విగ్రహానికి కార్మికులు వినతి పత్రం అందజేశారు. న్యాయబద్ధమైన తమ సమస్యలు పరిష్కారమయ్యేవరకు ఉద్యమం ఆపేది లేదని కార్మిక సంఘ నాయకులు స్పష్టం చేశారు.

# బీ.ఫార్మసీ అభ్యసనం చాలా సులభం



**విజయవాడ మేజర్ న్యూస్ :** సాంకేతిక పరిజ్ఞానంలో నిరంతరం వస్తున్న నూతన ఆవిష్కరణలు ప్రతిరంగంలోనూ ప్రవేశిస్తున్నాయి. విద్య, వైద్యం, నిర్మాణరంగం, తయారీరంగం వంటి వాటితోపాటు వైద్య విద్యకు అనుబంధంగా ఉన్న బి. ఫార్మసీ విద్యార్థులకు కూడా ఈ సాంకేతిక పరిజ్ఞానం ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. సాధారణంగా ఈ రంగంలో ఇప్పటివరకు ప్రొఫెసర్లు విద్యార్థులకు బోధించే పాఠాలు బ్లాక్ బోర్డుపై చిత్రాలు వేయడం

**నూతన సాంకేతిక విధానం ఆవిష్కరణ**

**ఆవిష్కరణలో భాగస్వామి జ్యోతిప్రసాద్‌కు అపూర్వగౌరవం**

**ఘనంగా సత్కరించిన ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ మోంటు ఎం. పటేల్**

ద్వారా విద్యార్థులు నేర్చుకునేవారు. కానీ త్రీ డి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ రంగంలో పరిశోధనలు పెరిగాయి. ఫార్మా రంగంలో జరుగుతున్న పరిశోధనలు, ఎదురవుతున్న సవాళ్ళు అనే అంశంపై రాజమండ్రిలో రెండు రోజులపాటు జరుగుతున్న ఒక సదస్సులో పి సి ఐ జాతీయ అధ్యక్షులు ఈ పరిశోధనలో కీలక పాత్ర పోషించిన జీవీహెచ్ ప్రసాద్ కి డాక్టర్ మోంటు ఎం. పటేల్ చేతుల మీదుగా శనివారం అపూర్వ గౌరవం లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఒక సరికొత్త విధానాన్ని ఆవిష్కరించడం భారతీయ ఫార్మా రంగ అభివృద్ధికి ఒక గొప్ప అవకాశమన్నారు. ఏ రంగంలోనైనా ప్రతిభ కలిగిన వ్యక్తులను గౌరవించడం సమాజం బాధ్యతని పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని తమ కార్యాలయంలో ఈ సాంకేతిక పరిజ్ఞాన ప్రదర్శన ఇవ్వాలని ఆహ్వానించారు.

# అంగరంగ వైభవంగా జనసేన ఆత్మీయ సమావేశం

## అవనిగడ్డలో జనసేన పార్టీ జెండా ఎగురవేస్తాం



అవనిగడ్డ మేజర్ న్యూస్ : జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం అంగరంగ వైభవంగా నిర్వహించగా పలువురు జనసేన పార్టీ నేతలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అవనిగడ్డలో జనసేన పార్టీ జెండా ఎగురవేస్తాం అన్నారు. 4 రోజుల క్రితం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో మంగళగిరి పార్టీ కార్యాలయంలో అవనిగడ్డ మండలం వేకనూరు గ్రామానికి చెందిన మాదివాడ వెంకట కృష్ణ (క్రిస్టియన్) జనసేన పార్టీలో చేరగా అవనిగడ్డ నియోజకవర్గానికి పార్టీలో చేరిన అనంతరం మొదటి సారిగా విచ్చేస్తున్న తరుణంలో జనసేన పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. శుక్రవారం అవనిగడ్డ నియోజకవర్గ జీలగలగండి వద్దకు భారీగా 100 కార్లుకు పైగా, పలు ద్విచక్ర వాహనాలతో ఘన స్వాగతం పలికారు. అక్కడ నుండి మాజేరు, లక్ష్మీపురం, చల్లపల్లి, మోపిదేవి మండలాల మీదుగా అవనిగడ్డలోని గర్ల్స్ హై స్కూల్ వరకు తరలివచ్చి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఉమ్మడి కృష్ణ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాదివాడ వెంకట కృష్ణ మాట్లాడుతూ చిన్నతనంలోనే రాజకీయాల్లోనికి ప్రవేశించి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేశానని, గతంలో పని చేసిన రాజకీయ పార్టీలు నా అవసరాన్ని వాడుకున్నాయి తప్పా నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు సరైన న్యాయం చేయలేదని వైసిపి పార్టీని వదిలి పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలకు ఆకర్షితుడినై ఆయన సమక్షంలో పార్టీలో చేరడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్, నాదెళ్ళ మనోహర్ సూచనల మేరకు పనిచేస్తూ నియోజకవర్గంలోని జనసేన పార్టీ కుటుంబంతో కలిసి సమస్యలపై పోరాటం చేస్తూ 2024 లో జరిగే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని జనసేన, టిడిపి నేతలతో అందరితో కలిసి నేను ఒక్కడిగా పార్టీలో పనిచేస్తానని అన్నారు. ఆత్మీయ సమావేశానికి ముందుగా జీలగలగండి వద్ద కనివిని ఎరుగని భారీ ర్యాలీతో ఆహ్వానం పలికిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియచేస్తునన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ ఉపకార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, అవనిగడ్డ, కోడూరు, మోపిదేవి,చల్లపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, మర్రె గంగయ్య, పూషడపు రత్న గోపాల్, చొడగం విమల కృష్ణ, నాగాయలంక మండల పార్టీ ఉపాధ్యక్షులు, గ్రామ పట్టణ అధ్యక్షులు, సర్పంచ్ లు, ఎం.పి.టి.సి సభ్యులు, వార్డు మెంబర్లు, మండల కమిటీ సభ్యులు, సీనియర్ జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, జనసేన కుటుంబ సభ్యులు పలువురు పాల్గొని స్వాగతం పలికినవారిలో ఉండగా భారీగా జనసైనికులు, వీరమహిళలు జనసేన కుటుంబ సభ్యులు ర్యాలీలో వెంటరాగా ఆత్మీయ సమావేశం గర్ల్స్ హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించగా పెద్ద ఎత్తున జనసైనికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా జనసేన పార్టీకి అనుకూలంగా నినాదాలు చేసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన జెండాని అవనిగడ్డలో ఎగురవేయడం ఖాయం అని నేతలందరూ ముక్తకంఠంతో పలికారు.

# మెగా మెడికల్ క్యాంపుకు విశేష స్పందన







**విజయవాడ, మేజర్ న్యూస్ :** గవర్నర్ పేటలోని రాగూర్ స్మారక గ్రంథాలయంలో శనివారం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా తిప్పరమల్లి జమాల పూర్ణమ్మ విచ్చేశారు. ఆమె మాట్లాడుతూ ఇటువంటి మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేసి ఖరీదైన వైద్య పరీక్షలు, ప్రతీ ఒక్కరికీ సుమారు 5 వేల రూపాయల విలువ గల వివిధ రకాల వైద్య పరీక్షలు ఉచితంగా ఏర్పాటు చేశారు.

ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించటం చాలా ముదావహం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్యాంపు ఏర్పాటు చేసిన ప్రతీ ఒక్కరినీ ఆమె అభినందించారు. ఈ కార్యక్రమానికి అమరావతి ఐ హాస్పిటల్ సారథ్యంలో డాక్టర్ నాదెండ్ల వేణు, డాక్టర్ కేతినేని శైలజ కంటి పరీక్షలు నిర్వహించారు., మిత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ తరఫున డాక్టర్ భాస్కర్ ప్రకాష్,, కె.వి సత్యనారాయణ ఎముకలు, జనరల్ మెడిసిన్ పై అవగాహన ఏర్పాటు చేశారు. దుహిత మల్టీ స్పెషాలిటీ డెంటల్ సెంటర్ వారు డాక్టర్ నల్లూరి శ్రీధర్ ఆధ్వర్యంలో దంత పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా హియరింగ్ సొల్యూషన్స్ తరఫున ఆడియాలజిస్ట్ ఏ సతీష్ వినికిడి పరీక్షను నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు లో గ్రంథాలయానికి వచ్చే పాఠకులూ, చదువరులు, విద్యార్థులు, తల్లితండ్రులు, సిబ్బంది, నగరంలో గల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకుని వారికున్న వైద్య పరమైన సందేహాలు నివృత్తి చేసుకున్నారు..

# మంగళగిరి వైకాపా సీటు కోసం పావులు కదుపుతున్న బీసీ నేత



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే సీటు కోసం మంగళగిరి పట్టణానికి చెందిన పద్మశాలీయ సామాజికవర్గానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ప్రయత్నాలు చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అండదండలుతో పాటు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం, రాష్ట్ర స్వర్ణకార సంఘం మద్దతు తో నియోజకవర్గంలోని కుల సంఘుల పెద్దల అశీస్సులతో ముందుకు వెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మంగళగిరి పట్టణ బిసి సెల్ సెక్రటరీ 10 ఏళ్ల పని చేశారు. 2014 నుండి స్వర్ణకార సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. 2015 నుండి 2020 వరకు మంగళగిరి నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పని చేశారు. 2020 నుండి గుంటూరు జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పని చేస్తున్నారు. మానవత్వ దృక్పథంతో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించటం, వైద్య శిబిరాలు నిర్వహించటం, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, చేయటంతో పాటు 10 అనాధ కుటుంబాలను దత్తత తీసకుని వారికి ఆర్థిక సాయం అందచేస్తున్నారు. అధిష్టానం దృష్టిలో పారేపల్లి మహేష్ పేరు ఉందని, పరిశీలన జరుగుతుందని, పారేపల్లికి టిక్కెట్ వరించే అవకాశం ఉందని అనుచరగణం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జగన్ రెడ్డి మూర్ఖత్వం పరాకాష్టకు చేరింది

## అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం దుర్మార్గం



గుంటూరు, మేజర్ న్యూస్ : తన అరాచకపాలనతో ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకత నేపధ్యంలో ఓటమి కళ్ళముందే కనపడటంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మూర్ఖత్వం పరాకాష్టకు చేరిందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై 26రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించటంపై శనివారం ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం లాగా సేవా భావంతో అతి తక్కువ వేతనంతో సేవలం దించే అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించటం శోచనీయమని మండిప డ్డారు. అంగన్వాడీల ఆత్మగౌరవానికి – జగన్ రెడ్డి అహంకారానికి మధ్య జరుగుతున్న ఈ యుద్ధంలో చివరికి అంగన్వాడీలే విజయం సాధిస్తారన్నారు. అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు అడుగుతున్నవి అత్యంత న్యాయసమ్మతమైన డిమాండ్లేనన్నారు. అందులోనూ అంగన్వాడీలకు జగన్ రెడ్డి ఇచ్చిన హామీలనే నెరవేర్చమంటున్నారన్నారు. అది కూడా అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్ల తరువాత అని గుర్తుచేశారు. జీ ఓ నెంబర్ రెండుతో అంగన్వాడీలను ప్రభుత్వ అత్యవసర సేవల్లోకి తీసుకురావడం దుర్మార్గమన్నారు. గౌరవ వేతనం తీసుకునేవారు ప్రభుత్వ ఉద్యోగుల కిందకి ఎలా వస్తారంటూ ప్రశ్నించారు. 26 రోజుల తరువాత అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులని ముఖ్యమంత్రికి గుర్తుకొచ్చిందా అని దుయ్యబట్టారు. అంగన్వాడీ ఉద్యమానికి మొదటినుంచి జనసేన పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని, అంగన్వాడీలకు తీసుకునే ఎలాంటి నిర్ణయాలకైనా జనసేన అండగా ఉంటుందని ఆళ్ళ హరి అన్నారు.

# ఎస్ఆర్ఎంలో జాతీయ విద్యావేత్తల నాయకత్వ సదస్సు



మంగళగిరి మేజర్ న్యూస్: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం ఉదయం జాతీయ విద్యావేత్తల నాయకత్వ సదస్సు ప్రారంభమైంది. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన 26 నగరాల నుంచి 50 మంది స్కూల్ ప్రిన్సిపాళు సదస్సుకు హాజరయ్యారు. సృజనాత్మక బోధనా పద్ధతులపై సమగ్రంగా సమీక్షించేందుకు ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అడ్మిషన్స్ విభాగం ఈ సదస్సును ఏర్పాటు చేసింది. ఉదయం 10 గంటలకు వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా జ్యోతి ప్రజ్వలనతో సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మనోజ్ ఆరోరా ప్రిన్సిపాల్స్ ను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు సమగ్రమైన పునాది అవసరమన్నారు. క్రమశిక్షణ తో కూడిన విద్యావిధానాన్ని స్కూల్ స్థాయిలో అమలు పర్చడం వల్ల కళాశాల, యూనివర్సిటీ స్థాయిల్లో విద్యార్థుల నడవడిక ఆదర్శవంతంగా మారుతుందన్నారు.. జావా, పైథాన్, సీ ప్లస్ వంటి కంప్యూటర్ కోర్సులను స్కూల్ స్థాయిలోనే విద్యార్థులకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని వీసీ మనోజ్ అభిప్రాయపడ్డారు. సృజనాత్మక బోధనా పద్ధతులపై పరస్పరం చర్చించుకోవడమే కాకుండా విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా బోధన జరిగే తీరుపై బృంద చర్చలు జరిపేందుకు జాతీయ స్థాయిలో ప్రిన్సిపాల్స్ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశామని ఎస్ఆర్ఎం అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య యలంపల్లి శివశంకర్ పేర్కొన్నారు. అనంతరం ఎస్ఆర్ఎం వర్సిటీ డీన్ డాక్టర్ విష్ణుపథ్ నూతన బోధనా పద్ధతులపై ప్రిన్సిపాళ్లతో చర్చాగోష్టిని నిర్వహించారు. సదస్సుకు హాజరైన వివిధ ప్రఖ్యాత స్కూళ్ల ప్రిన్సిపాళ్లు సృజనాత్మక బోధనా పద్ధతులపై తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ కుమార్, డీన్ డాక్టర్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు. నేర్చుకునే తత్వాన్ని పెంపొందించాలి విద్యార్థుల్లో అవగాహనా శక్తిని పెంచడమే కాకుండా 'నేర్చుకునే తత్వాన్ని' పెంపొందించే దిశగా స్కూల్ ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు ప్రయత్నించాలి. నేర్చుకోవాలన్న దృక్కోణంపై విద్యార్థులు ఫోకస్ పెట్టాలి. సహనం, వినయం విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు అందిస్తాయి. భువన, ప్రిన్సిపల్, నోయిడా ఇంటర్నేషనల్ స్కూల్, నోయిడా విద్యార్థుల ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వాలి స్కూల్ స్థాయిలో విద్యార్థుల ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఉత్తమ ఫలితాలు లభిస్తాయి. విద్యార్థుల అభిరుచులను గుర్తించి బోధన జరగాలి. సమాజ పురోభివృద్ధి కోసం శ్రమించే ఉత్తమ విద్యార్థుల రూపకల్పనలో ప్రిన్సిపాళ్ల పాత్ర కీలకంగా మారాలి.

# వేతనాలు సక్రమంగా చెల్లించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నూతనంగా విధుల్లో చేరిన డాక్టర్ విజయలక్ష్మి ని శనివారం కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యులు. అభినందనలు తెలిపారు జిల్లా టీ.బి నియంత్రణ కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు గత మూడు నెలల నుండి 20వ తేది తర్వాత జీతాలు పడుతున్నాయని , సదరు విషయాన్ని నూతనంగా విధుల్లో చేరిన డి ఎం హెచ్ ఓ దృష్టికి. తీసుకెళ్లారు.. అలాగే అర్బన్ హెల్త్ సెంటర్స్ నందు పనిచేస్తున్న కాంట్రాక్టు , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఒకటో తేదీన జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి స్పందించి వెంటనే ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పోతురాజు, రవికుమార్, కోటాసాహెబ్, నగరశాఖ ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, దక్షిణామూర్తి, శ్రీనివాసరెడ్డి, రోజా రాణి,మహిళా విభాగం సభ్యులు అనిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ లో జిఎంసికి జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 ఏడాదికి సంబంధించి శుక్రవారం ప్రకటించిన స్వచ్ఛ నగరాల విభాగ ర్యాంక్ ల్లో గుంటూరు నగరపాలక సంస్థకు జాతీయ స్థాయిలో 4 వ ర్యాంక్ రావడం గర్వకారణమని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో స్వచ సర్వేక్షణ్ 2023లో గుంటూరు నగరం స్వచ్ఛ నగరాల విభాగంలో 4వ స్థానంలో నిలిచిందని, విశాఖ, విజయవాడ, తిరుపతి మొదటి 3 స్థానాలను సాధించాయని తెలిపారు. ఈ నెల 11 న డిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డ్ అందిస్తారని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులను కేంద్ర ప్రభుత్వం 2016 నుండి పారిశుధ్యం, ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్ధాల తడి పొడి విభజన, వ్యర్ధాల నిర్వహణ, నగర పరిశుభ్రం పై ప్రజల అభిప్రాయలు పరిగణలోకి తీసుకొని జాతీయ, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు కేటాయిస్తుందని తెలిపారు. నగరంలో పారిశుధ్య విభాగంలో ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతేడాది రాష్ట్ర స్థాయిలో 10 లక్షల జనాభా ఉన్న నగరాల్లో 7వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 108వ ర్యాంకు సాధించగా ఈ ఏడాది జాతీయ స్థాయిలో 4 వ ర్యాంక్ తో గుంటూరు నగర ఖ్యాతిని చాటిందన్నారు. నగరంలో సమగ్ర పారిశుధ్య నిర్వహణకు ఇంటింటి చెత్త సేకరణ, ప్రతి ఇంటికి ఆర్.యఫ్.ఐ.డి. ట్యాగ్ ల ఏర్పాటు, సచివాలయం వారీగా క్లస్టర్ల ఏర్పాటు చేసి ఈ–ఆటోల ద్వారా చెత్త తరలింపు చేస్తున్నామన్నారు. హెూం కంపోస్ట్, క్లస్టర్, విండ్రో కంపోస్ట్, వ్యర్ధాల తడి, పొడి విభజన పై ప్రజలకు అవగాహన, ప్రోత్సాహక కార్యక్రమాలు ప్రత్యేకంగా చేపడుతున్నామని తెలిపారు. ఇంటింటికి తడి, పొడి, ప్రమాదకర వ్యర్ధాలు వేరుగా సేకరించడానికి 3 రకాల డస్ట్ బిన్లను ప్రతి ఇంటికి పంపిణీ చేశామని, ప్రజారోగ్య కార్మికులు, కార్యదర్శులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతోనే జాతీయ స్థాయిలో ఎన్నడూ లేని విధంగా గుంటూరు నగరపాలక సంస్థ ర్యాంక్ సాధించిందన్నారు. ఇప్పటికే స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ లో దక్షిణ భారతదేశంలో గుంటూరు నగరపాలక సంస్థకి మాత్రమే జాతీయ స్థాయిలో 3వ ర్యాంక్ దక్కిందని పేర్కొన్నారు.

# వెంకటపాలెంలో డొక్కా ప్రత్యేక పూజలు



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతిలోని వెంకటపాలెం గ్రామంలో కొలువై ఉన్న వెంకటేశ్వర స్వామి కి గుంటూరు వైసిపి పార్లమెంటరీ అధ్యక్షులు డొక్కా మాణిక్యా ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారువెంకటపాలెంలోని టిటిడి నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సందర్శించి, ప్రత్యేకమైన పూజలు చేశారు రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని దేవునికి ప్రార్థించినట్లు మాణిక వర్రప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో భోగినేని అప్పారావు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు

# షర్మిల కాంగ్రెస్ పార్టీలో కి రావడం శుభపరిణామం - మెండెం



తుళ్లూరు మేజర్ న్యూస్ . దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె కాంగ్రెస్ పార్టీలోకి రావడం. శుభపరిణామం అని రాష్ట్ర కాంగ్రెస్ సెల్ కోఆర్డినేటర్ మెండెం కోటేశ్వరరావు పేర్కొన్నారు శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నూతన ఉత్తేజాన్ని నింపి అధికారంలోకి వచ్చేందుకు అవసరం ఉందని అన్నారు షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతం కావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు తాడికొండ నియోజకవర్గ సమావేశంలో షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి రావడాన్ని చాలా సంతోషంగా భావిస్తూ ఉన్నామనితెలిపారు ఈ కార్యక్రమం లో కోట గోపాలకృష్ణ ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాలపాటి అనిల్ కుమార్ ఫిరంగిపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు జయ రావు తాడికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు షరీఫ్ , నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గాంధీ రఫీ బాబు కమాలుద్దీన్ గారు హుస్సేన్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ముత్యాలమ్మ ఆలయం కు 4.50 లక్షలు నారా లోకేష్ విరాళం



మంగళగిరి, మేజర్ న్యూస్ : యర్రబాలెం శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానం బేడ బుడగ జంగాలు ఆలయ నిర్మాణం కొరకు నారా లోకేష్ సహకారంతో లక్ష యాభై వేల రూపాయలు విరాళం అందచేశారు. శనివారం నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందం అబద్ధయ్య ,టీడీపీ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య ఉమమహేశ్వరావు తదితరులు ఆలయ కమిటీకి విరాళం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండలధ్యక్షులు తోట పార్ధసారధి, మంగళగిరి మండల కార్యదర్శి మల్లవరపు వెంకట్రావు, గ్రామ అధ్యక్షుడు అంకారావు, పానకాలరావు జగన్ శివనాగెశ్వరావు సుబ్బారావు, గడదాసు రంగారావు, ఆలయ చైర్మన్ ఊర గోపి సంఘ పెద్దలు ఊర వెంకటేశ్వర్లు ఓర చిన్న అంజయ్య కిన్నెర శ్రీను గంధం బాలాజీ భూతం శ్రీను తదితరులు ఉన్నారు.

# వైసీపీ పాలనలో 24 లక్షల మంది వలసలు



తెనాలి,మేజర్ న్యూస్: వైసీపీ పాలనలో రాష్ట్రంలో బతకులేదని, బతకలేమని 24 లక్షల మంది వలస వెళ్లిపోయారని ఇతర రాష్ట్రాలకు, ప్రాంతాలకు వలసలు వెళ్లినవారంతా బడుగు జీవులని కష్టాన్ని నమ్ముకున్న కర్షకులకు రాష్ట్రంలో ఉపాధి దూరమైందని, కూలి పనులు లేక కడుపు నిండటమే కష్టమయిందనే కారణంతో సొంతూరు వదలి లక్షలాదిగా వలసలు వెళ్లడం అత్యంత దీనమని వైసీపీ పాలన వైఫల్యాన్ని చెప్పడానికి ఇంతకంటే పెద్ద ఉదాహరణ ఏముంటుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సామాన్యులతో, వివిధ సామాజిక వర్గాల నాయకులతో మాట్లాడుతున్నపుడు వారు పెద్దపెద్ద కోరికలేవీ కోరడం లేదని తమ ప్రాంతాల్లో మౌలిక వసతులు, సౌకర్యాలు కోరుకుంటున్నారని కడుపు నింపే ఉపాధి, వైద్యం, విద్య అడగడం కనిపించిందని అంటే వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలకు కనీస సౌకర్యాలు, వసతులు కూడా అందలేదని అర్ధమవుతోందని ఆయన చెప్పారు. తెనాలి నియోజకవర్గ కార్యాలయంలో శనివారం నాగబాబు నియోజకవర్గ కార్యకర్తలు, వీర మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం రాష్ట్రం విడిపోయినపుడు మేధావులు, నిపుణులు ఆంధ్ర ప్రదేశ్ కు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. 972 కిలోమీటర్ల సుదీర్ఘమైన తీరంతో పాటు సారవంతమైన నేల కలగలిపిన రాష్ట్రం కావడంతో అభివృద్ధి చెందడం చాలా సులభమన్నారు. ఇంగ్లాండు, ఫ్రాన్స్ వంటి ప్రాంతాల తరహాలో రాష్ట్ర మారుతుందని చెప్పారు. అయితే గత వైసీపీ పాలన లో జరిగిన అభివృద్ధి, పాలన లోపాల వల్ల రాష్ట్రం వెనక్కు వెళ్లిపోయిందని పరిశ్రమలు రాక, ఉపాధి లేక యువశక్తి నిర్వీర్యం అయిపోయిందని టీడీపీ ప్రభుత్వంలో మొదలుపెట్టిన రాజధానిని కూడా వెనక్కునెట్టారని అవినీతి విచ్చలవిడిగా పెరిగి రాష్ట్రంలో దోపిడీ పెరిగిపోయిందని కరవు, తుపాన్ల ధాటితో రాష్ట్రం విలవిల్లాడిందని అన్నీ రంగాలను నాశనం చేసి ఇథియోపియా దేశం తరహాలో వైసీపీ రాష్ట్రాన్ని తయారు చేసిందని రాష్ట్రంలో దోపిడీ, దౌర్జన్యం, బీభత్సం, అవినీతి తప్ప మరేం లేదన్నారు.వైసీపీ పాలన మొదలయ్యాక రాష్ట్రం గంజాయి సాగులో ముందుందని నాగబాబు విమర్శించారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు రాష్ట్రంలోనే కనిపిస్తున్నాయని వైసీపీ నాయకులు గంజాయిని ప్రోత్సహించి వేల కోట్ల రూపాయలు వెనకేసుకున్నారని యువతకు విచ్చలవిడిగా గంజాయి దొరకడంతో ఆ మత్తుకు బానిసలై నేరాలు పెరిగాయని యువశక్తిని ఓ ప్రణాళిక ప్రకారం వైసీసీ నిర్వీర్యం చేసిందని సరైన ఉపాధి దొరికితే యువత చాలా హుందాగా బతుకుతారని తల్లిదండ్రులను ఎంతో గౌరవంగా చూసుకుంటారని రాష్ట్రంలో ఉపాధి కరవై, అదే సమయంలో గంజాయి అధికమై కొన్ని ప్రాంతాల్లో గంజాయి బ్యాచ్ లు వెలిశాయని గంజాయి రవాణాను వెనకుండి నడిపిస్తూ వైసీపీ నాయకులు కుబేరులయ్యారన్నారు.

# అమరావతి యజ్ఞ ఫలాలు రాష్ట్ర ప్రజలకు అందిస్తాం : తెనాలి శ్రావణ్




తుళ్లూరు మేజర్ న్యూస్ : అమరావతి యజ్ఞ ఫలాలను రాష్ట్ర ప్రజలకు అందిస్తామని గుంటూరు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు శనివారం సిబిఎన్ ఫోరం ఆధ్వర్యంలో మండల కేంద్రం తుళ్లూరు లోని హెచ్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజనరీ ఉన్న నాయకుడు ప్రపంచంలో చంద్రబాబుకు మించిన వారు మరొకరు లేరని అన్నారు గతంలో హైదరాబాద్ ఏ విధంగా అభివృద్ధి చేశారో అదేవిధంగా అమరావతి అభివృద్ధి చేసి ఈ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి ఫలాలు పంచుతారని తెలిపారు అమరావతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రైతుల పోరాటం తప్పక నెరవేరుతుందని వారి కల తీరే రోజులు సమీపించాయని అన్నారు దళితరాజధానిలో సామాజిక న్యాయం కోసం నిరంతరం పనిచేశామన్నారు రాబోయే కాలంలో కుల మత ప్రాంత భేదాలు లేకుండా అందరికీ న్యాయం చేసే విధంగా తెలుగుదేశం పార్టీ నిర్ణయాలు ఉంటాయన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు నాలుగేళ్లుగా దళిత రైతాంగానికి కౌలు కూడా ఇవ్వకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంతరం వేధించారని దళిత రైతాంగం జేఏసీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు ఈ రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నారా చంద్రబాబునాయుడు కోసం అందరూ సైనికుల వలె కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు రాష్ట్ర పురోభివృద్ధి లక్ష్యంగా అన్ని పార్టీల ఐకమత్యంతో సైకో ముఖ్యమంత్రిని సాగనంపే వరకు విశ్రమించబోవు అని అమరావతి జేఏసీ నేతలు వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ సమితి నాయకులు పువ్వాడ సుధాకర్ రావు కొలికిపూడి శ్రీనివాసరావు పోతుల బాలకోటయ్య దనేకుల సుబ్బారావు బెల్లంకొండ నరసింహారావు పులి చిన్న గడ్డం మార్టిన్ అంకం సువర్ణ కమల చిలక బసవయ్య దనేకుల రామారావు షేక్ జానీ ఎర్రమనేని నాగమల్లేశ్వరి మైనేని గిరిజ జమ్ముల అనిల్ కాటా అప్పారావు తదితర మండల తెలుగుదేశం పార్టీ నేతలు అమరావతి రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాదిగ విద్యార్ధి సమాఖ్య జాతీయ మహాసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనుమతి ఇవ్వాలి



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మాదిగల పట్ల వివక్షతను చూపిస్తున్న వైస్ చాన్సలర్ రాజశేఖర్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తొలగించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మెయిన్ గేటు ఎదుట నిర్వహించిన మాహాధర్నాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకొని మాదిగ విద్యార్థుల జాతీయ సమావేశానికి అనుమతి ఇచ్చేందుకు వైస్ చాన్సలర్ కు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదే యూనివర్సిటీలో రాజకీయ పార్టీల సమావేశాలకు అనుమతి ఇచ్చిన వైస్ చాన్సలర్ మాదిగ విద్యార్థులు నిర్వహిస్తున్న సమావేశానికి మాత్రం అనుమతి నిరాకరించడం మాదిగల పట్ల కక్ష సాధింపు చర్యలేనన్నారు. ఇతర యూనివర్సిటీలో బిసి, ఓసి కులస్తులు ఉన్న వైస్ చాన్సలర్ లు గతంలో ఆంధ్రా యూనివర్సిటీ, వెంకటేశ్వర యూనివర్సిటీలో మాదిగ విద్యార్థుల సమావేశాలకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. అలాంటిది మా సోదర కులస్తుడు ఎస్సీ మాల వర్గానికి చెందిన వైస్ చాన్సలర్ పట్టేటి రాజశేఖర్ మాత్రం మాదిగ సామాజిక వర్గానికి అనుమతి నిరాక రించడం అత్యంత బాధాకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మరియు ప్రభుత్వ పెద్దల అండ దండలు వి సి కి ఉండటం వల్లనే మాదిగల పట్ల అవమానకరంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. సమా వేశం అనుమతి కోసం ప్రభుత్వ పెద్దలైన సజ్జల రామ కృష్ణారెడ్డి ని కలవడానికి పలుమార్లు ప్రయత్నించినప్పటికీ నిరాశే ఎదుర యిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన ఓ ఎస్ డి దశరదా రామిరెడ్డి కి వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. అలాగే ఉన్నత విద్య శాఖ మంత్రివ బొత్స సత్యనారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమ మంత్రివర్యులు మెరుగు నాగార్జున, పురపాలక శాఖ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ మరియు ఉన్నత విద్య శాఖ మండలి చైర్మన్ హేమచంద్ర రెడ్డి, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ను ఎమ్మార్పీఎస్ ప్రతినిధి బృందం కలసి విజ్ఞప్తి చేసినప్పటికీ నిరాశే మిగిలిందన్నారు. రాష్ట్రంలో వైసీపీకి అత్యధికంగా ఓట్లు వేసిన మాదిగలను ఉక్కుపాదంతో అణచివేయాలనుకోవడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. మాదిగల పట్ల ఇదే విధానాన్ని కొనసాగిస్తే రానున్న ఎన్నికల్లో మాదిగలు వైసిపికి దూరం కాక తప్పదు అన్నారు. ఈ యూనివర్సిటీలో వైస్సార్సీపీ విద్యార్థి విభాగానికి ఇచ్చిన ప్రాధాన్యత మరే ఇతర విద్యార్థి సంఘాలకి ఇవ్వకపోవడంలో మీ వైఖరిని సమాజం మొత్తం పరిశీలిస్తుందన్నారు. మీరు పదవి చేపట్టిన నాటి నుండి మీ స్వంత సామాజికవర్గానికి ఉద్యోగాలు, పదవులు, అవకాశాల కల్పనలో మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు కాబట్టి ఉన్నత విద్యా మండలి చైర్మన్ గారు జోక్యం చేసుకొని నాగార్జున యూనివర్సిటీలో ఉద్యోగ, పదవి, అవకాశ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలపై పారదర్శక విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అభివృద్ధి పేరుతో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టాలి. అనుమతి ఉన్నా లేకున్నా ఫిబ్రవరి 6 వ తేదీన విజయవాడ లో 10 వేల మంది మాదిగ విద్యార్థులతో భారీ నిరశన ర్యాలీ నిర్వహించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మంద వెంకటేశ్వరరావు మాదిగ, ఎన్టీఆర్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కూచిపూడి సత్యం మాదిగ, కృష్ణా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ కోట డానియల్ మాదిగ ,గుంటూరు జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వేమూరి సుధీర్ మాదిగ, సోషల్ మీడియా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రత్తిపాటి కోటి మాదిగ, ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు అద్దంకి బాబు మాదిగ, గుంటూరు జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు మురికిపూడి హృదయ రాజ్ మాదిగ, అధికార ప్రతినిధి తోడేటి ఏసుపాదం మాదిగ, గుంటూరు జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి చందోలు విక్టర్ పాల్ మాదిగ , ఎన్టీఆర్ జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు మంద పిచ్చియ్య మాదిగ, ఎన్టీఆర్ జిల్లా ఎంఎస్పీ అధికార ప్రతినిధి లింగాల నరసింహులు మాదిగ, ఎన్టీఆర్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి పేటేటి కిషోర్ మాదిగ , గుంటూరు జిల్లా ఎంఎస్పి సీనియర్ నాయకులు దేగల బాబూ పాల్నాడు జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు కోటేశ్వరరావు మాదిగ , పల్నాడు జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సుశీల, సీనియర్ నాయకురాళ్లు యేసుపోగు వాణి, కరుణ మాదిగ, తబిత మాదిగ, మల్లిక మాదిగ , గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి ఏసుపోగు శ్యామల మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ తెలుగు మహా సభలలో పాల్గొన్న ప్రజ్ఞాచారి



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: రాజరాజ నరేంద్రుని పట్టాభిషేక సహస్ర నీ రాజున మహెూత్సవాలను పురస్కరించుకుని ఆంధ్ర భాష సరస్వతపరిషత్, రాజమహేంద్రవరంలోజనవరి 6వ తేదీన నిర్వహించిన రెండవ అంతర్జాతీయ తెలుగు సభలలో రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన సాహతీ రత్న నూతక్కి పూర్ణ ప్రజ్ఞచారి శనివారం పాల్గొన్నారు. సభ నిర్వహకులు సూచన మేరకు తెలుగు సౌరభం అను శీర్షికతో తన సీసపద్యములను పటించటం జరిగింది. తెలుగు భాష వైభవం అంతరించిపోతున్న రోజులలో అంతర్జాతీయ తెలుగు మహాసభలలో ప్రజ్ఞాచారి తెలుగు సౌరభం శీర్షికతో పద్యాలు చదివి తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని తెలియజేశారని సభల కన్వీనర్ పద్మావతి అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొల్లూరి సమన్వయకర్త శేషగిరి శర్మ,పద్మావతి చేతులు మీదుగా పూర్ణ ప్రజ్ఞచారికని అంతర్జాతీయ తెలుగు సభల ప్రశంసా పత్రం మెడల్ తో సత్కరించారు.

# "జగన్ మాటలన్నీ నీటిమూటలే" : రావిపాటి సాయి కృష్ణ




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జాబ్ క్యాలెండర్,మెగా డిఎస్సి,ఖాళీ పోస్టులు భర్తీ,యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన పైన ముఖ్యమంత్రి "జగన్ మాటలన్నీ నీటి మూటలే" జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ శనివారం విమర్శించారు రావిపాటి ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు నిరసన చేశారు. 2.30 లక్షల ఉద్యోగాలు ఉన్నాయని చెప్పి భర్తీ చేయకుండా నిరుద్యోగ రేటులో ఆంధ్రప్రదేశ్ ను దేశంలో నెంబర్ వన్ స్థానంలో నిలిపారని విమర్శించారు. సాయి కృష్ణ ఆధ్వర్యంలో శనివారం గుంటూరు లోని లాడ్జి సెంటర్లో జగన్ మాటలన్నీ నీటిమూటలే అని వ్రాసి యున్న నీటిమూటలను తలపైన పెట్టుకొని వినూత్న రీతిలో నిరసన ప్రదర్శన నిర్వ హించిన అనంతరం జగన్ మీ నీటి మూటల లాంటి మాటలు మాకు వద్దు అంటూ 2024 లో యువజన విద్యార్థి లోకం ఇంటికి పంపేందుకు సిద్ధం అయ్యిందని జగన్ మాటలు అయిన నీటి మూటలను తిరిగి ఇచ్చేస్తున్నామని లాడ్జి సెంటర్లో పగల గొట్టారు. సి ఎం డౌన్ డౌన్ నినాదాలు చేసారు. సీఎం ఐ ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత శాతం డిసెంబర్ 2023 నాటికీ 6.6 శాతానికి పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల్లో 73 శాతం పట్టభద్రులే ఉన్నారు, ఉపాధి ఉద్యోగ అవకాలు లేక గత మూడు నాలుగేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి చెప్పారు. మరో వైపు 2021లో కేవలం గంజా యి, మత్తు పదార్థాల కు బానిసలై ఏపీలో 571 మంది యువత ఆత్మహ త్యలకు పాల్పడ్డట్టు ఎన్సీఆర్బీ నివేదిక చెబుతుంది. తెలుగుదేశం 5 ఏళ్ల ప్రభుత్వ హయాంలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని నాటి మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. కానీ గడచిన నాలుగున్నరేళ్ళలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. కమీషన్లకు కక్కుర్తి పడి నాలుగేళ్లలో 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారు. అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు చంద్రబాబు శ్రీకారం చుడితే జగన్ రెడ్డి అమరావతిని నిర్వీర్యం చేసారు. తెలుగుదేశం హయాంలో 2 సార్లు డిఎస్సి నిర్వహించి 17591 ఉద్యోగాలిస్తే ప్రతి ఏటా మెగా డిఎస్సి అన్న ముఖ్యమంత్రి జగన్ ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చెయ్యలేదు. మరోపక్క ఐటి అభివృద్ధితో 24 వేల ఉద్యోగాలు ,స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 2.50 లక్షల మందికి శిక్షణ ఇచ్చి 80 వేలకు పైగా ఉద్యోగాలిస్తే అధికారంలోకి రాగానే ఐటి కంపెనీలను తరిమేసి అక్రమ కేసులతో స్కిల్ డెవలప్మెంట్ ని నిర్వీర్యం చేసారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనులలో కాంట్రాక్టులు ఇస్తామన్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎన్ని కాంట్రాక్టులు ఇచ్చారు ఎంతమందిని కాంట్రాక్టర్లుగా తయారు చేసారు. ఎస్సి ఎస్టి బిసి మైనారిటీ కాపు బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా యువతకు సబ్సిడీ, బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రద్దు చేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారు. 25 మంది ఎంపిలనిస్తే కేంద్రం మెడలు వంచి సాదిస్తామన్న ప్రత్యేక హెూదా గాలికి వదిలేసారు. ఉద్యోగాలు ఉపాధి లేక రాష్ట్రంలో యువత గంజాయి డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలయ్యి విలువైన జీవితాలని పాడుచేసుకుంటున్నారు. జగన్ పాలనలో గంజాయి అక్రమ రవాణాలో ఎపి నెంబర్ వన్ స్థానంలో ఉందని ఎన్సీబీ నివేదిక చెబుతుంది. వీటన్నిటికీ కారణం జగన్ రెడ్డి అసమర్థత, చేతకాని పాలనే. ఇకనైనా ఎపి యువతను మోసం చేయటం మాని వెంటనే ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి , రాష్ట్రంలో ఖాళి పోస్టులను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చెయ్యాలి. ఈ కార్యాక్రమంలో జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు, జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్,జిల్లా అధికార ప్రతినిధులు సింగు గోపి,షేక్ షుకూర్, కార్యనిర్వాహక కార్యదర్సులు మన్నెం శ్రీనివాస్, కార్యదర్సులు వేమా విజయ్ కాంత్,పఠాన్ అథావుల్లా ఖాన్, మాచవరపు దాసు, గుంటూరు పశ్చిమ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ ఇమ్రాన్,కార్యనిర్వాహక కార్యదర్శి కోలా మల్లికార్జున రావు, గుంటూరు తూర్పు ఉపాధ్యక్షులు వేముల కిరీటి, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి రాంబాబు, 47 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు దాది గోపాల్, తెలుగుదేశం నాయకులు అబ్దుల్ రజాక్, కొల్లా నాగ సుబ్బారావు, షేక్ సుభాని, ప్రసాద్, ఉస్మాన్, తెలుగుయువత నాయకులు శేషాద్రి సాంబశివరావు, శౌంఠినేని అనిల్,చిక్కాల శివరామ కృష్ణ,సన్నపు ఆదిత్య రెడ్డి,బుల్లా కుమార్ బాబు,చింతా వినోద్, గాలి ఉపెంద్ర తథితరులు పెద్దసంఖ్యలో పాల్గున్నారు.

# మంగళగిరి వైసీపీలో కుదుపు : అందె వెంకట



మంగళగిరి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది రా..కదలిరా..అంటూ వైసీపీ నేతలంతా టిడిపిలో చేరేందుకు క్యూ కడుతున్నారు. జగన్ పని అయిపోయింది, వైసీపీ దారుణ పరాజయం ఖాయం అని తేలడంతో కీలక వైసీపీ నేతలంతా టిడిపిలో చేరుతున్నారు. ముఖ్య వైసీపీ నాయకులు పార్టీని వీడటంతో మంగళగిరి వైసీపీ పూర్తిగా ఖాళీ అవుతుంది. ఉండవల్లి నివాసంలో శనివారం మంగళగిరికి చెందిన వైసీపీ నేతలైన ప్రముఖ వ్యాపారవేత్త అందె వెంకట ప్రసాద్, కాజ పిఎసిఎస్ మాజీ చైర్మన్ పల్నాటి నాగేశ్వరరావులతోపాటు మరో 100 కుటుంబాలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, వైసీపీ నాయకులు టిడిపిలో చేరారు. వీరందరినీ నారా లోకేష్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మంగళగిరి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి అంతా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీలో అన్నివర్గాలకు సముచిత స్థానం లభిస్తుందని, ఇప్పటికే పార్టీకోసం పనిచేస్తున్న నేతలను కలుపుకొని రాబోయే రోజుల్లో టిడిపి విజయానికి కృషిచేయాలని కోరారు. అంతకు ముందు మంగళగిరి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం జెండాలు కట్టిన కార్లు, బైకులతో ప్రదర్శనగా బయలుదేరి వచ్చారు. యువగళం పాదయాత్రతో నవ్యాంధ్రకి నవశకం లిఖించిన నారా లోకేష్, మంగళగిరిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. తటస్థ ప్రముఖులతో భేటీ అవుతూ మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. యువగళంతో సృష్టించిన ప్రభంజనంతో లోకేష్ నాయకత్వంలో పనిచేసేందుకు వివిధరంగాల ప్రముఖులు, వైసీపీ నేతలు క్యూ కడుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్దయ్య, నియోజకవర్గం పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస్ రావు, మంగళగిరి రూరల్ మండలం అధ్యక్షుడు తోట పార్థసారథి, మండల ఉపాధ్యక్షుడు కొమ్మా సుకుమార్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రంగిసెట్టి నరేంద్ర ( బాబి ), కాజా గ్రామ పార్టీ అధ్యక్షుడు పళ్ళబోతుల శ్రీనివాస రావు, ఆత్మకూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటి వెంకట్రావు, కాజా గ్రామ ప్రధాన కార్యదర్శి నంబూరు సాల్మన్ రవి, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వర రావు, గండికోట విగ్రాఘవులు, విన్నకోట శ్రీనివాస రావు, తాత కోటయ్య, తోట సాంబశివరావు, సుంకర రఘుపతి, గాదె లక్ష్మా రెడ్డి, ఉయ్యూరు సాంబి రెడ్డి, రామకృష్ణా రెడ్డి, లెనిన్ రెడ్డి, దానబోయిన రామరాజు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఇల్లు దగ్ధమైన బాధితులకు అంబటి మురళి చేయూత



గుంటూరు, మేజర్ న్యూస్ : పొన్నూరు మండలం మన్నవ గ్రామంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో సిలెండర్ పేలి రెండు ఇళ్లు దగ్ధం, అయ్యాయి ఆస్థి నష్టం. సంభవించింది. ఈ ప్రమాదంలో ఓ వృద్ధురాలు మృతి. చెందాదు క్షతగాత్రుల కుటుంబ సభ్యులను, అస్తి నష్టం జరిగిన కుటుంబాలను బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళి శనివారం కలిసి ఓదార్చారు. వారికి తన వంతు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం పలువురు పాల్గొన్నారు. తోడ్పాటు నందించిన బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ అంబటి మురళీకృష్ణ.

# మండలంలో పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నరేంద్ర కుమార్



పెదకాకాని మేజర్ న్యూస్ : మండలం నంబూరు గ్రామం ముస్లిం పాలెం చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త షేక్ సలాం అమ్మ శుక్రవారం మరణించినారు. విషయం తెలుసుకొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంగం డైరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పార్ధవ దేహము ను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులులను పరామర్శించారు . అలాగే ముస్లిం పాలెంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు సయ్యద్ కరీముల్లా, సయ్యద్ షాబీర్( టైలర్ ) తండ్రి ఇటీవల మరణించినారు. విషయం తెలుసుకొన్న నరేంద్రకుమార్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులులను పరామర్శించి వారికీ ధైర్యం చెప్పినారు. వెనిగండ్ల గ్రామం ఎస్. సి. ఏరియా చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త నారి వేమయ్య కోడలు అంగన్వాడీ టీచర్ నారి రాజకుమారి శనివారం అకాలమరణం చెందారు. ఈ విషయం తెలుసుకొన్న ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ రాజకుమారి పార్ధవదేహం సందర్శించి ఘన నివాళులు అర్పించినారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 8వ తేదీన అంగన్వాడీలు విధులకు హాజరు కావాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలోని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ , మిని అంగన్వాడీ వర్కర్స్ ఈ నెల 8వ తేదీన తమ సెంటర్లలో విధులకు హాజరుకావాలని జిల్లా ఐసిడిఎస్ పిడి ఉమాదేవి శనివారం ఒక ప్రకటనలో కోరారు తమ తమ అంగన్వాడీ సెంటర్ నందు విధులకు హాజరు కావాలనీ. సూచించారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు గుంటూరు జిల్లా నందలి మహిళా,శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలోని పనిచేస్తున అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ మిని అంగన్వాడీ వర్కర్స్ ఆంధ్ర ప్రదేశ్ రాజపత్రము ప్రకారం 06.01.2024 , జి.ఒ. ఆర్.టి. నెంబర్ 2 మహిళా , శిశు సంక్షేమ శాఖ, 06.01.2014 విడుదల లోని అంశముల ప్రకారం గుంటూరు జిల్లాలోని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ మిని అంగన్వాడీ వర్కర్స్ 8వ తేదీన అందరూ తమ తమ అంగన్వాడీ సెంటర్ నందు విధులకు హాజరు కావలసినదిగా జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ సాధికారిత అధికారి శ్రీమతి ఎమ్.ఉమా దేవి ప్రకటనలో కోరారు. ప్రభుత్వం వారు విధించిన గడువు లోపు విధులకు హాజరు కాని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మిని అంగన్వాడీ వర్కర్స్ ప్రభుత్వం తీసుకునే చర్యలకు బాధ్యులు అవుతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జగనన్నపాలనలో.ఇంటింటా సంక్షేమ సంబరం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో ఇంటింటా సంక్షేమ ఫలాలు వెల్లివిరిశాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు నగర మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు సొంత డివిజన్ అయిన 20 వ డివిజన్‌లో శనివారం రెండో రోజు మనతో మన రజినమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని సంపత్ నగర్ ప్రధానరహదారి నుంచి అయ్యప్పస్వామి గుడి వరకు పాదయాత్ర కొనసాగింది. సంపత్‌నగర్‌లోని అన్ని వీధులుతిరిగారు. రామాలయం మీదుగా నంబూరు సుబాని కాలనీ వరకు పర్యటన కొనసాగింది. ఆయా వీధుల్లోని ఇంటింటికీ మంత్రితోపాటు పార్టీ నాయకులంతా వెళ్లారు. అందరినీ పలకరించారు. ప్రజల నుంచి మంత్రితోపాటు పార్టీ నాయకులకు విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ప్రజల మోముల్లో ఆనందం కనిపిస్తే .. అది జగనన్న పాలన అని చెప్పారు. చంద్రబాబుపాలనలో చీకటి రోజులను రాష్ట్ర ప్రజలు చవిచూశారని తెలిపారు. ఇప్పుడు ప్రతి కుటుంబానికి ఏ ఆపద వచ్చినా, ఏ అవసరం వచ్చినా సంక్షేమ పథకాల రూపంలో జగనన్న ఆర్థిక భరోసా ఇస్తున్నారని పేర్కొన్నారు. నాలుగున్నరేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఏకంగా రూ.5 లక్షల కోట్ల రూపాయాల ఆర్థిక సాయాన్ని జగనన్న రాష్ట్ర ప్రజలకు అందించారని పేర్కొన్నారు. వైద్యం, విద్య రంగాల్లో పూర్తిస్థాయిలో సంస్కరణలు తీసుకొచ్చి అత్యద్భుత పాలన అందించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ హయాంలో గుంటూరు నగరం పూర్తి స్థాయిలో నిర్లక్ష్యానికి గురైందని మంత్రి విడదల రజిని విమర్శించారు. నగరంలోని అన్ని వీధులను తవ్వి వదిలేశారని పేర్కొన్నారు. రోడ్లు ధ్వంసం చేశారని పేర్కొన్నారు. గుంటూరు నగరాన్ని గత పాలకులు సర్వనాశనం చేస్తే.. మేం అభివృద్ధి చేస్తూ వస్తున్నామని తెలిపారు. 20 వ డివిజన్‌నే తీసుకుంటే మేం ఎంతో అభివృద్ధి చేసి చూపించామని వెల్లడించారు. రామనామక్షేత్రం ప్రధాన రహదారి వెడల్పు దశాబ్దాలుగా ఎవరికీ సాధ్యం కాలేదని, జగనన్ ప్రభుత్వం ఇది చేసి చూపించిందని చెప్పారు. నగరంలో రోడ్లన్ని కొత్తగా నిర్మిస్తూ వస్తున్నామన్నారు. పార్కుల అభివృద్ధి, శ్మశాన వాటికల ఆధునికికరణ.. ఇలా గుంటూరు నగరాన్ని తీర్చిదిద్దామని పేర్కొన్నారు. మరోసారి గెలిపిస్తే గుంటూరును దేశంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా తాను వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతరఫున పోటీ చేయబోతున్నానని, ప్రజలంతా అశీర్వదించాలని కోరారు. తనను గెలిపిస్తే గుంటూరు నగర అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తానని చెప్పారు. శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలి గిరి, మేయర్ కావటి మనోహర్ నాయుడు తదితరులు మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ డివిజన్ అధ్యక్షులు ఖాజా మొహిద్దీన్, శ్యాంశేఖర్ శర్మ, అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. నేడు 39వ వార్డులో మనతో మన రజినమ్మ ఆదివారం సాయంత్ర గుంటూరు 39 వ వార్డులో మనతో మన రజినమ్మ కార్ర్యమాన్ని నిర్వహించనున్నారు. గుజ్జనగుండ్ల సెంటర్ నుంచి కార్యక్రమం ప్రారంభం కానుంది.

## ఏఎస్ఐ బాలకృష్ణ కుటుంబానికి ఆర్థిక సాయం



గుంటూరు మేజర్ న్యూస్ : గుంటూరు లాలపేట పోలీస్ స్టేషన్ లో అనారోగ్య కారణంగా మరణించిన ఎ యస్ ఐ బాలకృష్ణ సతీమణి భూలక్ష్మికి రూ.లక్ష విలువైన చెక్ ను జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ శనివారం అందజేశారు. ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ అనారోగ్య కారణాల వల్ల 23-12-2023 వ తేదీన మరణించారు. ఈ సందర్భంగా ఎస్పి కార్యాలయంలో చేయూత సహాయం క్రింద చెక్ అందజేసారు. త్వరలో వారికి రావలసిన బెనిఫిట్స్ అందజేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి ఎస్ పి రత్న స్వామి, స్పెషల్ బ్రాంచ్ సి ఐ రాజశేఖరరెడ్డి, గుంటూరు జిల్లా అసోసియేషన్ సభ్యులు రాజారావు, కరుణాకర్, రామకృష్ణ, హుస్సేన్, లక్ష్మణ్, కరిముల్లా ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు నీడ కల్పించే టిడ్కో గృహాలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పేద, మధ్యతరగతి ప్రజల స్వంత ఇంటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హత ఉన్న వారికి ఇంటి స్థలాలతో పాటు, పీఎంఏవై(యు) జగనన్న నగర్ హౌసింగ్ పథకం గృహ సముదాయంలో నిర్మించిన ఫ్లాట్లను పంపిణీ చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం అడవితక్కెళ్ళపాడు లో టిడ్కో ఆధ్వర్వంలో నిర్మించిన ప్రధాన మంత్రి అవాస్ యోజన (అర్బన్) జగనన్న నగర్ హౌసింగ్ పథకంలోని గృహ సముదాయంలో ఫ్లాట్ల ను లబ్దిదారులకు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, శాసనమండలి విప్ లేళ్ళ అప్పిరెడ్డి, నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగ మనోహర్ నాయుడు, పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు మద్ధాళి గిరిధర్, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, టిడ్కో కార్పోరేషన్ చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ తో కలసి పాల్గొన్నారు. గృహ సముదాయాల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి, లబ్ధిదారులతో కలసి శాస్రోక్తంగా పూజలు చేసి గృహ ప్రవేశాలు చేశారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల్లోని పేదలందరికీ ఇళ్ళ పథకానికి అత్యధిక ప్రాధన్యత ఇచ్చి రాష్ట్రంలో ఇళ్ళులేని వారికి ఇంటి స్థలాలు అందించి ఇళ్ళ నిర్మాణం చేపట్టడంతో పాటు, టిడ్కో ఆధ్వర్యంలో పీఎంఏవై(యు) జగనన్న నగర్ హౌసింగ్ పథకంలో గృహ సముదాయంలో పెద్ద ఎత్తున ఫ్లాట్ లు అందిస్తున్నారన్నారు. జిల్లాలో తెనాలి, పొన్నూరు, మంగళగిరి, సీఆర్డీఏ పరిధిలోని టిడ్కో గృహ సముదాయంలో 18,448 ఫ్లాట్ లు ఇప్పటికే పూర్తి స్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పించి పంపిణీ చేయటం జరిగిందన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అడవితక్కెళ్ళపాడు, వెంగళాయపాలంలోని టిడ్కో గృహ సముదాయంలోని 7,472 ఇళ్ళను పంపిణీ చేయటానికి సిద్ధం చేయటం జరిగిందన్నారు. అడవితక్కెళ్ళపాడులో 4,192 వెంగళాయపాలెంలోని 1,888 మొత్తం 6,080 ఇళ్ళకు సంబంధించి మంచినీరు, విద్యుత్, డ్రైనేజీ, మురుగునీరు శుద్ధి ప్లాంట్, రహదారులు తదితర మౌలిక సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించి లబ్ధిదారులకు నేడు అందిస్తున్నామన్నారు. ఇక్కడ నివశించనున్న కుటుంబాలలోని దాదాపు 15,000 మంది జనభాకు అనుగుణంగా హెల్త్ సెంటరు, పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. శాసనమండలి విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి, వారిని అన్నివిధాల అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇళ్ళులేని వారికి స్వంత ఇంటిని కల్పించటంతో పాటు, సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం టిడ్కో గృహ సముదాయాలకు శంకుస్థాపన చేసి, నిధులను వేరే పథకాలకు మరలించి పనులు మధ్యలో ఆపివేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్ళనిర్మాణాలను పూర్తి చేసి, మౌలిక సౌకర్యాలు కల్పించి లబ్దిదారులకు అందించటం జరుగుతుందన్నారు. టిడ్కో గృహ సముదాయాలలో 300 చదరపు గజాల ప్లాట్లకు సంబంధించి అడవితక్కెళ్ళపాడులోని 2,256 , వెంగళాయ పాలెంలోని 416 ఫ్లాట్ల నిర్మాణానికి అయిన పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరించి ఒక్క రూపాయి చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేసి లబ్దిదారులకు ఉచితంగా అందిస్తుందన్నారు. వీటితో పాటు 365, 430 చదరపు గజాల్లోని ఫ్లాట్ లలో గత ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే లబ్దిదారు ముందుగా చెల్లించాల్సిన వాటాను 50 శాతం లబ్ధిదారుల నుంచి వసూలు చేస్తున్నారన్నా రు. రాష్ట్రంలో పేదలందరికీ ఇళ్ళ పథకం ద్వారా 31 లక్షల ఇంటి స్థలాలను ఉచితంగా అందించి 20 లక్షల ఇళ్ళు కట్టించే కార్యక్రమం కొనసాగు తుందన్నారు. పేదల జీవితాల్లో మార్పు కోసం వారికి స్వంత ఇల్లు కల్పించటంతో పాటు పేద కుటుంబాల్లోని పిల్లల ఉన్నత చదువుల కోసం విద్యారంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు ప్రవేశపెట్టి విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలికసౌకర్యాలు అభివృద్ధి చేసి అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో విద్యాబోధన అందిస్తున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఉన్నత అవకాశాలకు పోటీ పడేలా సిద్ధం చేయటానికి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడంతో పాటు విదేశాల్లో ఉన్నత విద్యను ఉచితంగా అభ్యసించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వలన కుటుంబాల్లో లబ్ధి జరిగిందని భావిస్తేనే తనకు అండగా నిలబడాలని చెబుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రజలందరూ ఆశీస్సులు, తోడ్పాటు అందించాలని కోరుకుంటున్నామన్నారు. నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగ మనోహర నాయుడు మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయాలలో ఫ్లాట్ లు పంపిణీ ద్వారా లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ వెలుగులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకువచ్చారన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు ఇళ్ళ పంపిణీని కాగితాలకే పరిమితం చేస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 65,000 మందికి ఇంటి స్థలాలు, ఇళ్ళు అందించి నిజం చేసి చూపారన్నారు. అదేవిధంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు సమీపంలోనే ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి, పరిపాలనను, ప్రభుత్వ సేవలను ఇంటి ముంగిటకే అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, సుపరిపాలనను గతంలో ప్రభుత్వాలు అమలు చేయటానికి కనీసం ఆలోచన కూడ చేయలేదన్నారు. పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రజలందరూ ఆశీర్వదించాలన్నారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మద్ధాళి గిరిధర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో గత ప్రభుత్వ హాయంలో ఇళ్ళ కోసం 2017 సంవత్సరంలో 75,000 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం సూమారు 7,000 మందికి 10శాతంకే టిడ్కో గృహ సముదాయాలలో ఇళ్ళు మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించారన్నారు. పనులను రూ.472 కోట్లతో ప్రారంభించి 2019 నాటికి కాంట్రాక్టర్లు రూ.250 కోట్లు పనులు చేస్తే రూ.25 కోట్లు కూడ చెల్లించకపోవటంతో పనులు నిలిచిపోయాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన వెంటనే పాత బకాయిలు చెల్లించి పనులు ప్రారంభించటంతో పాటు, గృహ సముదాయాలకు అవసరమైన మౌలికసౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు అందించటం జరుగుతుందన్నారు. ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మన ప్రసన్న కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35 కార్పోరేషన్లు, పురపాలక సంఘాల్లోని టిడ్కో గృహ సముదాయాలలోని 85,000 ఫ్లాట్ లు లబ్ధిదారులకు పంపిణీ చేయటం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సుదీర్ఘ పాదయాత్రలో ఇళ్ళు లేని నిరుపేదల కష్టాలు స్వయంగా తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల సొంత ఇంటికలను నిజం చేసేందుకు ఇంటి స్థలాలతో పాటు టిడ్కో గృహ సముదాయాలలోని ఫ్లాట్ లను అందిస్తున్నారన్నారు. టిడ్కో గృహ సముదాయంలో స్థలం, నిర్మాణం, మౌలిక సౌకర్యాలతో కలిపి రూ.12 లక్షల విలువ కలిగిన 300 చదరపు గజాల ఫ్లాట్ ను పూర్తి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వటం జరుగుతుందన్నారు. అడవితక్కెళ్ళపాడులోని గృహ సముదాయాలలో నివాసం ఉంటున్న వారికి సరసమైన ధరలకే నిత్యావసర సరుకులు అందించేందుకు డ్వాక్రా సంఘాల మహిళల నిర్వహణలో రూ.1.5 కోట్లతో జగనన్న మహిళా మార్ట్ ను మంజూరు చేయటం జరిగిందన్నారు. టిడ్కో గృహ సముదాయాల్లోని లబ్ధిదారులతోనే రెసిడెన్షియల్ వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేయటం జరుగుతుందని, కమిటీలు గృహ సముదాయాలను చక్కగా నిర్వహణ చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, శాసనమండలి విప్ లేళ్ళ అప్పిరెడ్డి, నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగ మనోహర్ నాయుడు, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మద్ధాళి గిరిధర్, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, టిడ్కో కార్పోరేషన్ చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫ్లాట్ల తాళాలను అందించారు. కార్యక్రమంలో ఏపి టిడ్కో చీఫ్ ఇంజనీరు గోపాలకృష్ణారెడ్డి, డైరక్టర్లు రాఘవరావు, కానూరి నాగేశ్వరి, డిప్యూటీ మేయరు బాల వజ్రబాబు, కార్పోరేటర్ స్మిత పద్మజ, మెప్మా పీడీ వెంకటనారాయణ, డిప్యూటీ కమిషనర్లు వెంకటకృష్ణయ్య, శ్రీనివాస రావు, టిడ్కో, నగరపాలక సంస్థ అధికారులు, కార్పోరేటర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పాలిట శాపం వైసీపీ ప్రభుత్వం : మొహమ్మద్ నసీర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగర పాలక సంస్థ వద్ద జగన్ రెడ్డి తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ 12 రోజులుగా మున్సిపల్ కార్మికులు తమ హక్కుల కోసం చేస్తున్న నిరసన దీక్షలో పాల్గొని మద్దతు తెలియజేసిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారు మరియు జనసేన నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ ఈ సందర్బంగా నసీర్ మాట్లాడుతూ రాష్ట్ర లో అన్నీ వర్గాలను మోసం చేసినట్టే జగన్ రెడ్డి పారిశుద్ధ్య కార్మికులను కూడా మోసం చేశాడని అధికారంలోకి రాకముందు జీతాలు పెంచుతామంటూ ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తామంటూ ప్రగల్బులాలు పలికిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి పాలిక శాపం గా మారాడని కరోనా టైం లో కూడా ఎక్కడ భయపడకుండా వారి సేవలను అందించిన కార్మికులు కొంతమంది చనిపోయిన కూడా వారికి ఇస్తానన్న 50 లక్షల రూపాయలను కూడా అందించలేకపోయారని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను కూడా వారికి అందకుండా చేస్తున్నాడని వారికి ఆసరాగా రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు కార్పొరేటర్ సమత కాకర్ల విజయ్,మహం కాలి నరసింహ రావు, యర్రంశెట్టి గిరి, ఉమా, చేట్టెం సింధు, రెహమునిస శ్రీను నాయక్, రబ్బానీ, వేములకొండ శ్రీనివాస్, హఫీజ్, లక్ష్మి అన్వర్, సురే శ్రీను, శంకర్, మల్లెంపూడి శ్రీనివాస్, భాస్కర్, ఏడుకొండలు,తదితరులు పాల్గొన్నారు

# టన్చన్‌గా పెన్షన్, ప్రతి ఇంటికి సంక్షేమ పథకం మా ప్రభుత్వ లక్ష్యం





**పెదన మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి తమ ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకం అందిందని ప్రతినెల 1వ తారీఖున పెన్షన్ కూడా ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మా ప్రభుత్వం అని గృహ నిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలో మేజర్ పంచాయితీ చెన్నూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తనయుడు జోగి రాజీవ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల క్రింద పొందిన లబ్ధి వివరించి, ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తు ఎంతో మంచి చేస్తున్న జగనన్నకు మద్దతు తెలపాలని మంత్రి కోరారు. చెన్నూరు గ్రామ సచివాలయ పరిధిలో 440 మందికి ప్రతి నెల ఒకటో తేదీన రు.13 లక్షల రూపాయల పింఛన్ల మొత్తం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జనవరి 1 నుండి జగనన్న పింఛన్లు 3 వేలకు పెంపు చేసినట్లు మంత్రి తెలియజేయగా, లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామంలో 219 మందికి జగనన్న అమ్మఒడి క్రింద 28.47 లక్షలు, రైతు భరోసా క్రింద 984 మంది రైతులకు 1.33 కోట్లు, 129 మంది లబ్ధిదారులకు వైయస్సార్ చేయూత పథకంలో 24.18 లక్షలు, 698 మంది సభ్యులకు వైయస్సార్ ఆసరా క్రింద రు.69.36 లక్షలు, 76 మందికి జగనన్న విద్యా దీవెన, 74 మందికి జగనన్న వసతి దీవెన, 87 మందికి కాపు నేస్తం తదితర పథకాల కింద నాలుగున్నర ఏళ్ళలో ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి) కింద లబ్ధి చేకూర్చినట్లు మంత్రి తెలిపారు. నాడు –నేడు క్రింద పాఠశాల అభివృద్ధికి 11 లక్షలు, గ్రామ సచివాలయ నిర్మాణానికి 40 లక్షలు, రోడ్ల కోసం 30 లక్షలు వ్యయం చేసినట్లు పేర్కొన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి జల జీవన్ మిషన్ కింద చెన్నూరుకు 50 లక్షలు, హరిజనవాడకు 43 లక్షలు, తాళ్లచెరువుకు 10 లక్షలు, గొల్లగూడెంకు 30 లక్షలు మంజూరయ్యాయని, వెరసి మొత్తం రు.1.33 కోట్లతో త్వరలో ప్రతి ఇంటికి కుళాయిలు మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో అక్కడక్కడ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని మంత్రిని కోరారు. సచివాలయ నిధుల క్రింద సిసి రోడ్లు, సీసీ డ్రైన్లు నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ రాజుల పాటు వాణి, వైస్ ఎంపీపీ యాదంరెడ్డి వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చారుమతి, ఎంపీటీసీ కాటం నాగమణి, ఎంపీడీవో వి.రెడ్డయ్య, ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ హేమ స్రవంతి, పంచాయతీ రాజ్, హౌసింగ్, విద్యుత్ శాఖ తదితర మండల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య రామ స్పర్శ అక్షింతలు పంపిణీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విశ్వ హిందు పరిషత్ ఆద్వర్యంలో మండల పరిధిలోని వేకనూరు కొత్తూరు రామాలయం నుండి ఇంటింటికి అయోధ్య రామ స్పర్శ అక్షింతలను పంపిణీ చేశారు. శనివారం కొత్తూరు రామాలయం నుండి అక్షింతలను ఘటం బిందెలలో నెత్తిమీద పెట్టుకుని గ్రామస్థుల సహకారంతో ఊరేగింపుగా రామనామం పలుకుతూ పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 26వ వారం కొనసాగిన అన్నదానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో 26వ వారం అన్నదానం కొనసాగింది. ఆంధ్రా అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్రబృందం ఆధ్వర్యంలో వంతెన సెంటర్‌లో గల కోనసీమ కొబ్బరి అన్నం ప్రాంతంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 26 వ వారం పూర్తి అయ్యింది. రేపల్లె అర్జునరావు నాగలక్ష్మీల జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు అన్నదానం కార్యక్రమం 200 మందికి నిర్వహించారు. ఎం.పి.టి.సి సభ్యులు బొప్పన బాణు,తోట ఆంజనేయులు, గుడివాక రామాంజనేయులు వారు సేవలందించారు.

# జోసెఫ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన టీడీపీ నాయకులు



**గన్నవరం, జనవరి 6, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం తెంపల్లి శివారు బల్లిపర్రు గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన తొమ్మండ్రు జోసెఫ్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నూతన సంవత్సర వేడుకలలో పాల్గొనేందుకు ఆటోలో ప్రయాణిస్తూ దురదృష్టవశాత్తు మరణించడం జరిగినది. ఆ కుటుంబాన్ని శనివారం గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు యర్లగడ్డ సతీష్ బాబు, గన్నవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, గన్నవరం మండలం వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, గన్నవరం పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కాసిననేని వెంకట పాండురంగారావు రంగబాబు తెంపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుధాకర్ కృష్ణా జిల్లా తెలుగుదేశం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నిమ్మకూరు మధు, వీరపనేని గూడెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండేటి వెంకటేశ్వరరావు, గన్నవరం మండల తెలుగు రైతు అధ్యక్షులు ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, గొల్లనపల్లి తెలుగుదేశం నాయకులు యనమదల సతీష్ బాబు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళా నాయకులు, తెలుగు యువత నాయకులు తోమ్మండ్రు జోసఫ్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈ సందర్భముగా గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్ రావు చే హాస్పటల్ ఖర్చులు ఇంటి అవసరాల నిమిత్తం ఒక లక్ష యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వీరితో పాటు ప్రసాదంపాడు ఉపసర్పంచ్ గూడవల్లి నరసయ్య 25 వేల రూపాయలు, గన్నవరం మాజీ సర్పంచ్ గుడపాటి తులసి మోహన్ 25 వేల రూపాయలు, గన్నవరం మండలం వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, కాసన్నేని రంగబాబు 25 వేల రూపాయలు, నున్న వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు తగరం బసవ కిరణ్ బాబు 10వేల రూపాయలు, తెలుగు యువత నాయకులు బాపులపాడు వాస్తవ్యులు చెరుకూరి హరికృష్ణ 5,000 రూపాయలు తోమండ్రు జోసఫ్ కుటుంబానికి ఆర్థిక సహాయము అందజేసి ఆ కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ గన్నవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా నాయకులు, తెలుగు యువత నాయకులు పాల్గొని ఆ కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

## ఎస్మా జిఓ నెంబర్ 2 తక్షణమే ఉపసంహరించుకోవాలి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో 26 రోజులుగా వారి డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మద్దతు తెలియజేశారు. అంగన్వాడీల ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. యావత్ ఆంధ్రరాష్ట్ర ప్రజల మద్దతు మీకు ఉంటుందని తెలియజేస్తున్నానన్నారు. జగన్ అహంకారానికి అంగన్వాడీల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న ఉద్యమంలో అంతిమ విజయం అంగన్వాడీలదే అన్నారు. అంగన్వాడీ ఉద్యమం పై సర్కార్ ఉక్కుపాదం మోపడం దారుణం అని పాదయాత్రలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోమని శాంతియుత నిరసనలు తెలపడం కూడా నేరమేనా అని ప్రశ్నించారు.

## యువతను మోసగించింది జగన్‌మోహన్ రెడ్డే




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువతను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మోసగించారని తెలుగు యువత జిల్లా అధ్యక్షులు దండమూడి చౌదరి అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని ఈ ప్రభుత్వంలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే ఆలోచనలు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉన్నారని, గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి నేడు మచ్చుకైనా కనిపించడం లేదని, ప్రతి సంవత్సరం మోగా డిఎస్‌సి వేస్తాను, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని ఒక్క సారి అవకాశం ఇవ్వమంటూ అధికారం చేపట్టి రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు రహదారులు అస్తవ్యస్తంగా తయారు కాగా, రాష్ట్ర యువత భవిష్యత్ అంధకారంలోనికి నెట్టబడిందని యువత భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థికి పట్టం కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్.పి.టి.సి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగు యువత నాయకులు రావి రత్నగిరి, పెదపాలెం ఉపసర్పంచ్ లతో పాటు ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.



## చట్టసభల్లో బీసీలకు ప్రాధాన్యం పట్ల హర్షం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రానున్న లోక్ సభ ఎన్నికల్లో బిసిలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల బిసి నేత రాష్ట్ర సాంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. అవనిగడ్డ మత్స్య భవనంలో విలేకరులతో మాట్లాడుతూ నేటి వరకు పార్టీమెంటు గుమ్మం ఎరుగని బిసిలకు సీట్లు కేటాయించి ఎన్నికకు అవసరం అయిన చర్యలు తీసుకోవాలని కోరారు. పార్లమెంటులో ప్రవేశం లేని అగ్నికుల క్షత్రియ (మత్స్యకారలు)లకు ఒక సీటు కేటాయించడంతో పాటు అసెంబ్లీ సీటులో కూడా జనాభా దామాషా ప్రకారం ప్రాధాన్యం ఇచ్చి అధిక సీట్లు కేటాయించి బిసిలకు సమాజిక న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు కర్రి కృష్ణమూర్తి, లంకె శ్రీనివాస ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన జాతీయ సదస్సు




**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** ఆగిరిపల్లి సమీపంలో ఉన్న ఎన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శనివారము జాతీయ సదస్సులో సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్ని అంటే విధంగా విద్యార్థుల నృత్యప్రదర్శనలు, విద్యార్థులను ఆనంద డోలికలలో ఊయలూగించెను. తెలుగమ్మాయి, తెలుగబ్బాయి పోటీలలో సాంప్రదాయ దుస్తులు దరించి విద్యార్థులు తెలుగుతనం ఉట్టిపడేలా, మన సంస్కృతి ఉట్టిపడేలా, వేషధారణలలో చూపరులను ఆకట్టుకున్నారు. అలాగే కూచిపూడి నృత్యము, సినీగేయపాటలతో, జానపద నృత్యాలతో రోజంతా రెట్టించిన ఉత్సాహంతో విద్యార్థులు ఆనందించారు. అలాగే మిష్టర్ ఎన్.ఆర్.ఐ., మిసెస్ ఎన్.ఆర్.ఐ. పోటీలో విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొని, కేవలం అందచందాలతో కాకుండా తమ మేధా నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరినీ అలరించారు. కళాశాల ప్రాంగణం లో ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్‌లో విద్యార్థులు సందడిచేసి తమ అభిరుచికి అనుగుణంగా, వివిధ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ఛైర్మన్ డా, ఆర్. వెంకట్రావు మాట్లాడుతూ ఎన్.ఆర్. ఐ. విద్యార్థుల ఆల్ రౌండ్ డవలప్మెంటుకు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన సదస్సులు ఉపయోగపడతాయని తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డా, సి. నాగభాస్కర్ మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ సెమినార్లో విద్యార్థులు పాల్గొనుట వలన వారి యొక్క శృజనాత్మక శక్తి, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని, తద్వారా విద్యార్థి యొక్క అల్ రౌండ్ డవలప్మెంట్కు ఉపయోగపడే విధంగా పేపర్ ప్రజన్టేషన్స్, పోస్టర్ ప్రజన్టేషన్స్ రూపొందించామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా, కె. రోశయ్య కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా, జి. సాంబశివరావు, కో–ఆర్డినేటర్ డా, డి. కైలాసరావు, విభాగాధిపలు తదితరులు పాల్గొని విజేతలకు నగదు, మెమెంటోస్, పురస్కార పత్రాలను అందజేస్తారు.

## సాఫ్ట్ బాల్ పోటీలలో ఎస్‌వీఎల్ విద్యార్థి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. శనివారం ఎస్.వి.ఎల్ విద్యా సంస్థలలో డైరెక్టర్ దుట్టా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 4 నుండి 6 వ తేది వరకు రాష్ట్ర స్థాయి అండర్ 17 సాఫ్ట్ బాల్ పోటీలలో పి.వి.ఆర్ గవర్నమెంట్ హై స్కూల్ ఒంగోలులో జరిగిన గేమ్స్‌లో ఇంటర్ మిడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న కొప్పనాతి రిషిత అద్భుతమైన ప్రదర్శన కనబరచి జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక అయ్యిందన్నారు. ఈ విద్యార్థి జనవరి 10 నుండి 15 వరకు రాజస్థాన్‌లో జాతీయ స్థాయిలో జరిగే సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గోనాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా రిషితని దుట్టా ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎన్.వి. నాగేశ్వరరావు లు అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## హుండీ ఆదాయం లక్ష యాభైనాలుగు వేలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి దేవస్థాన హుండీలను ఆలయ అధికారుల సమక్షంలో లెక్కింపు నిర్వహించారు. శనివారం రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి దేవస్థానం (శివాలయం)లోని హుండీలను లెక్కింపు నిర్వహించగా 10 నెలల కాలానికి గానూ లక్ష యాభైనాలుగు వేల నూట రెండు రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇన్‌చార్జ్ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో మచిలీపట్నం దేవాలయాల తనిఖీ అధికారి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు ఎం రామారావు, గార్లపాటి గోపి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. గతంలో సంవత్సరానికి గానూ రూ.1,54,682 లు ఆదాయం రాగా 10 నెలలకుగ ఆనూ 1,54,102 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## శకుంతలమ్మ మృతి తీరని లోటు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సామర్ల శ్రీనివాసరావు సతీమణి శకుంతలమ్మ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సంతమార్కెట్ రోడ్డులో నివసిస్తున్న సామర్ల శ్రీనివాసరావు భార్య సామర్ల శకుంతలమ్మ (65) అనారోగ్యంతో శనివారం ఉదయం తుది శ్వాస విడిచారు. మృత్యు వార్త తెలుసుకుని హుటాహుటీనా శ్రీనివాసరావు గృహానికి వెళ్ళి శకుంతలమ్మ మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన శకుంతలమ్మకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## వైభవంగా ఎస్ఆర్ ఎగ్జిబిషన్ ప్రారంభవేడుక



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఎస్ ఆర్ ఎగ్జిబిషన్ ప్రారంభ వేడుకలలో మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జి పేర్ని కృష్ణమూర్తి, మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ విజయలక్ష్మి, మాజీ చైర్మన్ సిలర్ దాదా, కార్పొరేటర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## గోవాలో కమిటీ అధ్యయన పర్యటన



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శనివారం గోవాలో కమిటీ అధ్యయన పర్యటన సందర్భంగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐఐఎఫ్‌సిఎల్‌తో జరిగిన సమావేశానికి లోక్ సభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అధ్యక్షత వహించారు. సదరు బ్యాంకు, సంస్థల పనితీరు గురించి, విధివిధానాలను గురించి చర్చించారు. ఈ సమావేశంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యం.డి., సిఈఓ రాజీవ్, బ్యాంక్ ఆఫ్ ఇండియా యం.డి., సిఈఓ రజనీష్ కర్ణాటక, ఐఐఎఫ్‌సిఎల్ సంస్థ చైర్మన్ జై శంకర్, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు.

# పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా సెక్టోరల్




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రానున్న సాధారణ ఎన్నికల సందర్భంగా పోలింగ్ ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాల్సి ఉంటుందని జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా సెక్టోరల్ అధికారులకు సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి పి.రాజాబాబు ఆదేశాల మేరకు శనివారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల సెక్టోరల్, పోలీస్ సెక్టోరల్ అధికారులకు మూడు బ్యాచులుగా విభజించి సంబంధిత ఈఆర్‌ఓలు (ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు) పోలీస్ అధికారులచే డిఆర్‌ఓ పెద్ది రోజా నేతృత్వంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర శాసనసభకు పార్లమెంటుకు సాధారణ ఎన్నికల జరగనున్నాయన్నారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ఒకటికి రెండుసార్లు చదువుకొని యధాతథంగా తప్పకుండా అనుసరించాలన్నారు. సెక్టోరల్ అధికారులు వారికి కేటాయించిన 10 పోలింగ్ కేంద్రాల లో సజావుగా స్వేచ్ఛగా ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతున్నాయా లేదా పర్యవేక్షించాలన్నారు. రానున్న ఎన్నికలలో ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారి 5 మంది సహాయక సిబ్బందితో కలిపి మొత్తం 6 మంది పోలింగ్ విధులు నిర్వహిస్తారన్నారు. ఆ ప్రకారం 60 మంది పోలింగ్ అధికారులు, సిబ్బంది పోలింగ్ సజావుగా నిర్వహిస్తున్నారా లేదా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. కేటాయించిన పోలింగ్ కేంద్రాలు ముందుగా పరిశీలించి అక్కడి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి ఓటింగ్ సరళి నెలకొన్న పరిస్థితుల గురించి వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. అక్కడ ఏమైనా ఇదివరకు పోలింగ్ నిర్వహణలో ఓటింగ్ లో పాల్గొనడంలో ఏమైనా సమస్యలు తలెత్తాయా, లేదా ఏమైనా అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరిగాయా, పోలీసు కేసులు ఏవైన నమోదైనవా తదితర వివరాలను కూడా విచారించి తెలుసుకోవాలన్నారు. దానినిబట్టి భవిష్యత్తులో ఏమైనా సమస్యలు వస్తాయా అనే విషయంపై అంచనా వేసి ముందుగానే అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అంతేకాకుండా పోలింగ్ విధులకు వచ్చే సిబ్బందికి కూడా అప్రమత్తం చేయవలసి ఉంటుందన్నారు. ఓటు వేయడానికి వచ్చే వృద్ధులు,చంటి బిడ్డల తల్లులు, బాలింతలు గర్భిణీ స్త్రీల పట్ల కొంత సానుభూతితో వారికి త్వరగా ఓటు వేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. పోలింగ్ విధులకు హాజరయ్యే సిబ్బంది పట్ల సరైన జాగ్రత్త వహించి వారికి సజావుగా ఆహారం అందేలా చూడాలన్నారు. పోలింగ్ జరగక ముందు, జరిగే సమయంలో,జరిగిన తర్వాత చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి వాహనాలను జిపిఎస్ ట్రాకింగ్ చేయడం జరుగుతుందన్నారు. వారి వాహనాల్లో ఉన్న రిజర్వులో ఉంచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఎక్కడైనా పోలింగ్ కేంద్రంలో పనిచేయని ఈవీఎం స్థానంలో మార్పు చేయడం గానీ లేదా స్ట్రాంగ్ రూములో ఉంచడం కానీ చేయాలే తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ అజాగ్రత్తగా ఉండరాదని బయట ప్రదేశాల్లో ఎక్కడా ఉంచరాదని స్పష్టం చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ ఒకేసారి ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈఆర్వోలు మాట్లాడుతూ ఓటు వేసే వారికి ఎన్నికల ఓటర్ కార్డులు ఉన్నాయా లేదా చూసుకోవాలని లేనివారు ఆ ప్రాంతంలో ఎందుకు ఉన్నారు ఒకసారి గమనించుకోవాలన్నారు. గత ఎన్నికలలో 90% మించి పోలింగ్ అయినా కేంద్రాలలో ఒకసారి గమనించాలన్నారు. ఎవరికి ఓట్లు 90% పైగా పడ్డాయో కూడా గమనించాలన్నారు. ఎన్నికల అధికారులకు సంబంధించిన ఫోన్ నెంబర్లు సేకరించి ఒక కమ్యూనికేషన్ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. రూట్ మ్యాప్, పోలింగ్ అధికారులు, సిబ్బంది, సామాగ్రిని తరలించేందుకు వాహనాల కదలికలపై ప్రణాళికను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ ప్రహరీలు, వెలుతురు, ర్యాంపులు, రైలింగు, మంచినీరు, విద్యుత్ సౌకర్యం తదితర వసతులు ఉన్నాయా లేదా ఒకసారి గమనించాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో గన్నవరం, గుడివాడ, అవనిగడ్డ, పెడన, పామర్రు మచిలీపట్నం, పెనమలూరు నియోజకవర్గం ఈ ఆర్ ఓ లు చంద్ర లీల, పద్మావతి, పార్వతి, రాజ్యలక్ష్మి, షేక్ షాహిద్ బాబు, ఎం వాణి, డి రాజా, డిఎస్పి నాగరాజు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్, డిటి శ్యామ్, సెక్టోరల్ అధికారులు, పోలీసు సెక్టోరల్ అధికారులు, తహసిల్దార్లు, ఎస్ హెచ్ ఓ లు పాల్గొన్నారు.

# జయహో బీసీతో జైత్రయాత్రకు శ్రీకారం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం పార్లమెంట్ కార్యాలయంలో జెండా ఊపి జయహో బీసీ రథాలను ముందుకు సాగనంపిన మాజీమంత్రి కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ, తెదేపా బిసి నాయకులు. అనంతరం కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రజలను మరోసారి చైతన్యం చేసేందుకు జయహో బీసీ కార్యక్రమం. జయహో బీసీ కార్యక్రమం ద్వారా రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీలకు చేయబోయే కార్యక్రమాలను వివరిస్తున్నాం అన్నారు. అడుగడుగున నీరాజనాలు పలుకుతున్నారు అన్నారు. జగన్ ని తరిమికొట్టడం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వల్లే సాధ్యం అన్నారు. ఐదేళ్ల ప్రభుత్వంలో బీసీలను ఎస్సీలను ఎస్టీలను మైనార్టీలను పావులుగా వాడుకున్నారన్నారు. 8వ తేదీన మచిలీపట్నం పార్లమెంట్ గుడివాడ నియోజకవర్గం లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో బీసీలకు జరిగిన అన్యాయం పై వారిలో చైతన్యం కల్పించేందుకు టిడిపి జయహో బీసీ తో ప్రజల ముందుకు వచ్చిందన్నారు. వైసిపి పాలనలో దాదాపు 52.5% ఉన్న బీసీలు మైనారిటీలు నిర్లక్ష్యానికి గురవుతున్నారు అన్నారు. వైసిపి హయాంలో 26 మందికి పైగా బీసీలు హత్యకు గురయ్యారు అలాగే 650 మంది నాయకుల పై తప్పుడు కేసులు పెట్టారు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని చేసిన ఎంతమంది ఎమ్మెల్యేలు మంత్రులు మార్చిన 2024 ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమి గెలుపు తథ్యం అవినీతి చేసిన ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి నాయకులకు శిక్ష పడటం తథ్యం అన్నారు. బండి రామకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన రా కదలిరా కార్యక్రమం గురించి కొంతమంది వైసీపీ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారు. రా.. కదలిరా!! కార్యక్రమానికి ఎందుకు రావాలని వైసిపి నాయకులు అంటుంటే నేడు ఈ వైసీపీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్ని బతికించుకోవడానికి, చేతి వృత్తు పనులుచేసుకునే వారి బతుకులు బాగు చేసుకోవడానికి, బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి చేసుకోవడం కొరకు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి కదలి వస్తున్నారు అన్నారు. జనసేన తెలుగుదేశం పార్టీ కూటమి చూసి ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి తమ వైసిపి నాయకులతో అవకులు చవాకులు పిలిపిస్తున్నారన్నారు. జనసేన టిడిపి నాయకులు పై అనవసరంగా నోరు పారవేసుకున్న ప్రతి ఒక్కరికి సమాధానం చెప్పే రోజులు వస్తాయి అన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని మాటలు అన్నా సహనంతో ఓర్చుకొని రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన ప్రభుత్వ ఏర్పాటుకు నాయకులంతా కృషి చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, చిత్తజిల్లు నాగ రాము, అక్కుమహాంతి రాజా, గోపు సత్యనారాయణ, లంకె నారాయణ ప్రసాద్, పళ్లపాటి సుబ్రమణ్యం, వూకంటి రాంబాబు,లంకే శేషగిరి,తిరుమణి నారాయణ, కాగిత గోపాలరావు, తదితర బీసీ నాయకులు కార్యకర్తలు బిసి ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, కార్పొరేటర్ చిత్తజిల్లు నాగ రాము,రాష్ట్ర శిష్టి కరణ సాధికార కన్వీనర్ అక్కుమహాంతి రాజా, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి లంకే శేషగిరి, బీసీ ముఖ్య నాయకులు లంకె నారాయణ ప్రసాద్, పళ్లపాటి సుబ్రమణ్యం, వూకంటి రాంబాబు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్,తిరుమణి నారాయణ, చిన్నపురం సర్పంచ్ కాగిత గోపాలరావు,టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఇలియాస్ పాషా,జనసేన టౌన్ ప్రెసిడెంట్ గడ్డం రాజు, టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ళ కాంతారావు, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, జిల్లా మహిళా అధికార ప్రతినిధి పాలపర్తి పద్మజ, జనసేన నాయకులు భీమవరపు పరమేశ్వరరావు తదితర బీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు బహిరంగ సభకు భారీగా తరలిరావాలి



**విజయవాడ రూరల్,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న బహిరంగ సభకు భారీగా తరలిరావాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా బోండామా మాట్లాడుతూ నేడు (ఆదివారం) తిరువూరులో జరిగే నారా చంద్రబాబునాయుడు భారీ బహిరంగ సభకు సెంట్రల్ నియోజకవర్గం నుంచి వేలాదిగా టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు బయలుదేరుతున్నారన్నారు. తిరువూరులో నారా చంద్రబాబు నాయకత్వంలో జరిగే భారీ బహిరంగ సభ వైసీపీ పతనానికి నాందని, ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4సంవత్సరాల 8నెలల కాలంలో వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజానీకం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురైందని,ఒక పక్కన రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని, మరొకపక్క అర్హులైన వారికి సంక్షేమం కూడా అం దలేదని, వాస్తవ పరిస్థితులు చూస్తే జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి చెందినాడానికి 11 లక్షల కోట్ల రూపాయలు రాష్ట్రం అప్పుల్లో ఉండటమేనని, ఇది రాష్ట్ర ప్రజానీకంలోని ప్రతి ఒక్కరికి 2 లక్షలకు పైబడి అప్పుగా ఉంటుందనే విషయాన్ని బోండా ఉమా తెలియజేశారు. రేపు తిరువూరులో జరగబో యేటువంటి భారీ బహిరంగ సభకు సెంట్రల్ నియోజకవర్గం నుంచి 21 డివిజన్ ల నుంచి తెలుగుదేశం పార్టీ, అనుబంధ సంఘాల తో పాటు జనసేన నేతలు కూడా వేలాదిమంది టు వీలర్స్ ద్వారా ఆటోల ద్వారా టాటా మ్యాజిక్కుల ద్వారా లారీల ద్వారా బస్సుల ద్వారా బయలుదేరి,ఈ సభను జయప్రదం చేయాలని బోండా ఉమా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు,32వ డివిజన్ కార్పొరేటర్ చెన్నగిరి రామ్మోహన్, ఎరుబోతు రమణారావు,ఘంటా కృష్ణమోహన్, దివి ఉమామహేశ్వరరావు, సింగం వెంకన్న, పువ్వాడ మల్లికార్జున్,పైడి తులసి,దాసరి ఉదయశ్రీ,ఇప్పిలి రామ్మోహన్,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడవ రోజు నవదిన ప్రార్థనలు చేసిన ఫాదర్ విజయరాజు బావన



**గన్నవరం, జనవరి 6, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం పెద్దావుటపల్లిలో జరుగు బ్రదర్ జోసఫ్ తంబి తిరునాళ్ళ సందర్భముగా జరుగు నవదిన ప్రార్ధనలు 6 జనవరి 2024 మూడవ రోజుకు చేరుకున్నాయి. రెవ. ఫాదర్ విజయరాజు బావన, పాస్టరల్ సెంటరు డైరెక్టరు నవదిన పూజాప్రార్ధనలను కొనియాడారు. సందేశములో విశ్వాసము క్రైస్తవ జీవితము అను అంశముపై మాట్లాడుతూ, ప్రతీ క్రైస్తవునికి దేవుని పట్ల విశ్వాసం కలిగి యుండటం ఎంతో అవసరం. ఆ విశ్వాసమే వారిని ముందుకు నడిపిస్తుంది. బ్రదర్ జోసఫ్ తంబి దేవుని పట్ల సంపూర్ణ విశ్వాసం కలిగి జీవించారు. ఆ విశ్వాసమే కనుక లేనిచో, ఆయన ఓ గొప్ప మిషనరీగా మన మధ్యకు వచ్చేవాడే కాదు. ఇన్ని అద్భుత స్వస్థతలు చేసేవాడే కాదు. ఆయన విశ్వాసమే ఆయనను ఈనాడు ఉన్నత స్థానమునకు చేర్చినది. ఇప్పుడు ఆయన దైవసేవకుడిగా 24 జూన్ 2007 నుండి కొనియాడ బడుచున్నాడు. త్వరలోనే ఆయనకు విశ్వకతోలిక శ్రీసభ పునీతునిగా పట్టాన్ని కట్టాలని ఆశిస్తున్నాము. అయన విశ్వాసం ఎంతో మందిని ఆయన సమాధి వద్దకు నడిపిస్తుంది. ఆయన మధ్యస్థ ప్రార్ధనల ద్వారా ఎంతోమంది విశ్వాసులు దైవ వరాలను వివిధ రూపాలలో పొందుచున్నారు. పిల్లలు లేని వారికి పిల్లలు కలగడం, ఉద్యోగం లేనివారికి ఉద్యోగం రావడం, అనారోగ్యము నుండి స్వస్థత పొందడం మొదలగు అన్నో అద్భుతాలు జరుగుచున్నాయి. ఈనాటి నవదిన ప్రార్ధనలో ప్రత్యేకముగా వ్యాధిగ్రస్తుల కొరకు ప్రార్ధనలు చేసారు. దైవసేవకుడు బ్రదర్ జోసఫ్ తంబి జీవించి యుండగనే ఎంతోమంది వ్యాధిగ్రస్తులను స్వస్థత పరచాడు. నేటికీ తన ప్రార్ధనాలతో దేవుని స్వస్థతను ఒసగుచున్నాడు. ఈ నవదిన ప్రార్ధనలను కల్దరారో నగర సంఘస్తులు కొనియాడారు. మూడవ రోజు ప్రార్ధనలలో అనేకమంది విశ్వాసులు, భక్తులు, గురువులు, కన్యాస్త్రీలు, మఠవాసులు, సంఘపెద్దలు, మరియదల సభ్యులు పాల్గొన్నారు. ప్రార్ధనల అనంతరం, పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ పాలడుగు జోసఫ్, పుణ్యక్షేత్ర ఇతర గురువులతో కలిసి ముఖ్య అతిథి గురువుగా విచ్చేసిన రెవ.ఫాదర్ విజయరాజు బావన కి ఘనముగా శాలువాతో సన్మానం చేసారు. ఈ ప్రార్ధనలో ఫా. ప్రవీణ్ గోపు, ఫా. అభిలాష్ గోపు, ఫా. కిషోర్ కచ్చ, ఫా. రవి మద్దాల పాల్గొన్నారు. చివరిగా, పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ పాలడుగు జోసఫ్ ఈనాటి కార్యక్రమాలను చక్కగా ఏర్పాటు చేసిన వారందరికీ ధన్యవాదములు తెలియ జేశారు.

# దళితుల భూములపై కన్నేసిన కాలనాగులు

### జగనన్న కాలనీలకు దళితులు సాగు చేసుకునే భూమే కావాలా?

**వత్సవాయి జనవరి 6 మేజర్ న్యూస్ :** మండలంలో భీమవరం గ్రామంలో గత నాలుగు రోజులుగా దళితులు తమ సాగు చేసుకున్నా భూమి కోసం ఆందోళన చేస్తున్న విషయం విధితమే. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి భూమిని సాగు చేసుకున్న పోరంబోకు, ఎసైన్డ్ భూమిని ఎవ్వరైతే సాగుచేసుకుంటారో దానికి పట్టాలు ఇస్తాం ముఖ్యమంత్రి అన్నారన్నారు. మరి మేము 70 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న మా కు పట్టాలు ఎందుకు మంజూరు చేయలేదన్నారు. ప్రజల్ని స్థానిక ప్రజాప్రతినిధులు మోసం చేస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన జగనన్న కాలనీకి దళితులు సాగు చేసుకునే భూములే కావాలా? పేదలకు ఇల్లు అనే నినాదంతో ప్రజల్లోకి వచ్చి దళితుల ఓట్లతో గద్దెనెక్కి ఇప్పుడు దళితుల వెన్ను విరుస్తున్న ఈ ప్రజాప్రతినిధులకు త్వరలోనే కాలం చెల్లుతుందని అన్నారు. దళితులు 70 ఏళ్లుగా సాగు చేస్తున్న భూమి 2012 వరకు రెవిన్యూ రికార్డ్లో నమోదయిందన్నారు. అ భూమిని మేము సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో 2019లో ఏపీఐఐసీ కి అప్ప చెప్పడం జరిగిందన్నారు. అయినా సరే ఆ భూమిని మేమే సాగు చేస్తూ జీవనం సాగిస్తునమన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు, పోరంబోకు భూములకు పట్టాలు ఇస్తామని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చెప్పిన ప్రజాప్రతినిధులు దళితులు భూములపై కాలనాగుల్లా కన్నెసరన్నారు.జగనన్న కాలనీకి స్థలాలు దొరకవు కానీ ప్రజాప్రతినిధులు కబ్జా చేయడానికి కోట్ల రూపాయలు స్థలాలు దొరుకుతావు అని అన్నారు. రాష్ట్రంలోనే పేదలకు జగనన్న కాలనీ ఇల్లు ఇచ్చే కార్యక్రమంలో వేలకోట్ల రూపాయలతో భూములు కొనుగోలు చేసి ఇల్లు కట్టించారు. మా గ్రామంలో 70 సంవత్సరాల నుండి సాగు



చేసుకుంటున్నా మా భూమిని గ్రామ రాజకీయ నాయకుల స్వార్థంతో ప్రజా ప్రతినిధి అండతో మా భూమిని లాక్కొని మా జీవనోపాధిని తీసేయాలని స్వార్థంతో కొందరు కుట్రపన్నారు అని అన్నారు. కొంగర మల్లయ్య గట్టు నుండి కోట్ల రూపాయలు మట్టిని సొమ్ము చేసుకున్న వారికి చాలలేదేమో? దళితుల భూమిపై కన్నేశారు అని అన్నారు. వాళ్ల స్వార్థ రాజకీయాలకు మా దళితుల భూములే కావలసి వచ్చిందా అని వారు వాపోయారు. గ్రామ నాయకులు మేము దళితులమనే చిన్నచూపుతో ప్రజా ప్రతినిధి అండతో మమ్మల్ని దుర్భాషలాడితే కనీసం అడిగిన నాథుడే లేడన్నారు. నాలుగు రోజుల నుంచి నిరసన తెలియజేస్తున్న కలెక్టర్ కూడా ఈ విషయం పై స్పందించకపోవడం విశేషం అని అన్నారు.మేము సాగు చేసుకుంటున్న భూమికి మాకు న్యాయం చేయకపోతే 24 కుటుంబాల ఆత్మహత్య లకు గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, బాధ్యులు అవుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కు భూషణం, కె గోపి, పి మాధవరావు, పి సుగుణ, ఆవుల విశ్వేశ్వరరావు,, ఆవుల కృష్ణ లత, ఆవుల సంధ్య,ఆవుల నాగమణి, ఎం సామేలు, గ్రామ దళితులు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ, జనసేనలతో యువత భవిష్యత్తుకు బంగారు బాట

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రవేశపెట్టిన పథకాలపై హర్షాతిరేకలు వెల్లువిరుస్తున్నాయని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని మండలి వెంకట్రామ్ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల జెండా ఎగురవేస్తామన్నారు. ఈ విషయంలో ఎటు వంటి అనుమానాలు యువతకు వద్దని సూచించారు. శనివారం 7 వ వార్డులో జిల్లా పరిషత్ హై స్కూల్ పరిసర ప్రాంతాల్లో బాబు షూరిటి భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉన్న తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్ళి మిని మానిఫెస్టోకు సంబంధించిన పథకాలను వివరించారు. వీటి వల్ల ఏ గృహంలో ఎంత మందికి ఏ విధంగా లబ్ధిపొందేది వివరించారు. మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ చూసిన సమస్యలే కనిపిస్తున్నాయని అభివృద్ధి అన్నది ఈ ప్రభుత్వం ఎక్కడా మచ్చుకైనా కనిపించడం లేదన్నారు. కేవలం కొంత మందికి సంక్షేమ పథకాలు అందించి మొత్తం అంతా మేమే చేసామన్న భ్రమలు నాయకులు కల్పిస్తున్నారని ప్రజలు వాస్తవాలు తెలుసుకుని రానున్న ఎన్నికల్లో మోసగించిన వారికి బుద్ధిచెప్పాలన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో అధికార పార్టీ అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే తెలుగుదేశం, జనసేన పార్టీలతో సాధ్యం అవుతుందన్నారు. ప్రజలకు వివరిస్తున్న ప్రతి హామీని నెరవేర్చే భాద్యత మేము తీసుకుంటామని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న నియోజకవర్గంలో జెండా ఎగురవేస్తామన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు చెప్పినా,సృష్టించిన, బెదిరింపులకు గురి చేసిన తెలుగుదేశం, జనసేన పార్టీల జెండా ఎగురవేయడం మాత్రం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బిసి నాయకులు లుక్కా పిచ్చయ్య, లంకమ్మ అమ్మవారి దేవస్థాన ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ యాసం శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ అడపా శ్రీను, ఆది, అశ్వరావుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు లతో పాటు పెద్ద ఎత్తున టిడిపి,జనసేన పార్టీల నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం జగనన్న



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తాన్ని రూ.2వేల నుంచి రూ.3వేలకు పెంచడం..ప్రతినెలా 1వ తేదీనే వాలంటీర్లతో ఇంటి వద్దనే అందిస్తుండడంతో లబ్ధిదారులు మురిసిపోతున్నారు. జగనన్న ఇచ్చిన హామీ నాలుగున్నరేళ్లుగా క్షేత్రస్థాయిలో అమలవుతున్న తీరును చూసి ఫిదా అవుతున్నారు. పెంచిన పింఛన్ డబ్బులు అందించిన వేళ.. ఆనందంతో సీఎం జగనన్నకు కృతజ్ఞతలు చెబుతున్నారు. ఇంటికి పెద్దకొడుకులా అవ్వాతాతలను ఆదుకుంటున్న అభివృద్ధి, సంక్షేమ ప్రదాత పదికాలాలపాటు చల్లగా ఉండాలని, చక్కని పాలన అందించాలని ఆశీర్వదిస్తున్నారు మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.3వేలకు పెంచిన పింఛన్లను మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అవ్వాతాతలు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారుఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూజి.కొండూరు మండలంలోని 8,874 మందికి ప్రతినెలా రూ.2,64,46,500లను పింఛన్లు రూపంలో నేరుగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది పూర్తిగా పేదల ప్రభుత్వమని పేర్కొన్నారు. పేదల గౌరవాన్ని కాపాడుతూ ప్రతి పథకాన్ని ఇంటింటికే వెళ్లి అమలు చేస్తున్నారన్నారు. అర్హత ఉంటే చాలు...అడిగిన వారందరికీ పింఛన్ మంజూరవుతోందని అన్నారు. రాష్ట్ర విభజనతో, కరోనా వల్ల ఆర్థిక పరిస్థి తులు బాగోకపోయినాగాని, పేదలు ఆనందంగా ఉండాలనే ఆలోచనతో సీఎం జగనన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వచ్చారన్నారు. ఈనెల నుంచి పింఛన్ సొమ్మును రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెంచారన్నారు. జి.కొండూరులో అర్హులైన వారందరికీ ఇళ్లస్థలాలను ఇచ్చి, పక్కాగృహాలు మంజూరు చేసి, మూడున్నర దశాబ్దాల పేదల కలను నెరవేర్చినట్లు చెప్పారు. మైలవరం నియోజకవర్గంలో 20 వేల మందికి ఇళ్లస్థలాలను ఇచ్చామన్నారు. పింఛన్ సొమ్ము సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్లు ప్రతిఒక్కరూ ఓటర్లుగా నమోదుకావాలి



ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణంలో భాగస్వాములు కండి.

ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 6, మేజర్ న్యూస్:** ట్రాన్స్ జెండర్లు ప్రతిఒక్కరు ఓటరుగా నమోదుచేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని... ట్రాన్స్ జెండర్స్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ట్రాన్స్‌జెండర్స్‌తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమం ద్వారా జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఓటు హక్కు ద్వారానే సాధ్యపడుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదై ఓటు హక్కును వినియోగించుకొవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. త్వరలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్న తరుణంలో ఓటర్ల నమోదుపై ప్రత్యేకంగా దృష్టిపెట్టడం జరిగిందన్నారు. ట్రాన్స్ జెండర్లు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకొనేందుకు ఆసక్తి ఉన్నప్పటికీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల నమోదు చేసుకోలేకపుతున్నారన్నారు. జిల్లాలో సుమారు వెయ్యి మందికి పైగా ట్రాన్స్ జెండర్లు ఉన్నట్లు సమాచారం ఉందని.. అయితే కేవలం 147 మంది మాత్రమే ఓటర్లుగా నమోదయ్యారన్నారు. ఓటర్‌గా నమోదయేందుకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టరేట్‌లో ట్రాన్స్ జెండర్స్ కు ఆధార్ కార్డు, డోర్ నెంబర్ తో చిరునామా సర్టిఫికెట్లను మంజూరు చేసేందుకు ప్రత్యేక నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్న నేపథ్యంలో ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటరుగా పేర్లను నమోదు చేసుకొనేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ట్రాన్స్జెండర్స్ కు సూచించారు. త్వరలో రెవిన్యూ, డీఆర్డీఏ, గృహనిర్మాణం, నగరపాలక సంస్థ, సంక్షేమ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ట్రాన్స్ జెండర్స్‌కు సంబంధించి ఇళ్ళ స్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరుతో పాటు బ్యాంకుల నుండి రుణ సహాయం అందించి చిరు వ్యాపారాలను నిర్వహించుకొని ఆర్థిక ప్రయోజనం కల్పించుకొనేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఈ సమావేశంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) నోడల్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు, వాలంటరీ హెల్త్ సర్వీసెస్ రీజనల్ కో-ఆర్డినేటర్ బి.అపర్ణ, కృష్ణ డిస్ట్రిక్ట్ సెంటర్ కో-ఆర్డినేటర్ సిహెచ్. కిరణ్ కుమార్, ట్రాన్స్ జెండర్స్ పాల్గొన్నారు.

# సమగ్ర భూసర్వే సమాచారాన్ని పొందుపరచండి



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 6, మేజర్ న్యూస్:** జిల్లాలో జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష కార్యక్రమం కింద నిర్వహించిన సమగ్ర భూసర్వే సమాచారాన్ని కచ్చితత్వంతో కంప్యూటరీకరించి, భద్రపరచాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లా డేటా ప్రాసెసింగ్ సెంటర్ (రీసర్వే) కార్యాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ భూములను రీసర్వే నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీ భూమి-మా హామీ కార్యక్రమం కింద వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూసర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొదటిదశలో 14 గ్రామాలు, రెండోదశలో 15 గ్రామాలు, మూడో దశలో 100 గ్రామాల్లో మొత్తం 129 గ్రామాల్లో భూహక్కు-భూరక్ష ద్వారా రీసర్వే ప్రక్రియను పూర్తిచేయడం జరిగిందన్నారు. సర్వే పూర్తయిన గ్రామాల భూములకు సంబంధించి కచ్చితమైన సమాచారంతో కూడిన డేటాను కంప్యూటరీకరించి, భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్.. అధికారులు, సిబ్బందికి సూచించారు. రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖలు సంయుక్త భాగస్వామ్యంతో గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో సర్వే సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు, స్థిరాస్తుల యజమానులకు శాశ్వత భూహక్కు కార్డు ఎంతో దోహదపడుతుందన్నారు. భావితరాలకు భూ వివాదాలు లేని ఆస్తి హక్కును పారదర్శకంగా అందించేందుకు ప్రవేశపెట్టిన సమగ్ర భూసర్వేకు సంబంధించిన సమాచారాన్ని సమర్థవంతంగా ప్రాసెస్ చేసి, జవాబుదారీతనంతో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే భూరికార్డుల అధికారి కె.శ్రీనివాసు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికే తలమానికంగా అంబేద్కర్ విగ్రహం



**విజయవాడ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దేశం లోనే అత్తి ఎత్తైన 125 అడుగుల డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దేశానికే తలమానికంగా నిలవనున్నదని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, విజయవాడలోని తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు రూ.400 కోట్లతో స్వరాజ్య మైదానంలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఈక్వాలిటీ ఆఫ్ లిబర్టీగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని బడుగు, బలహీనవర్గాలవారు అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విజయవాడకే సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచే అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రతిఒక్కరూ కుల, మత, పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన ఆకాంక్షించారు. అంబేద్కర్ భావజాలంతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ అందరివాడైన అంబేద్కర్ స్మృతివనాన్ని అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేశారన్నారు.

ప్రతి ఒక్కరినీ ఆకర్షించేలా డా.బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర తెలిపే మ్యూజియం, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్, స్కై లైటింగ్, ఫౌంటెన్లు, లైబ్రరీ వంటి వాటితో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. గత ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహం నిర్మాణం విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమన్నారు. అటువంటి ఈ గొప్ప కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, ప్రతి ఒక్కరూ పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రేపటి నుంచి ఈ నెల 19వ తేదీ వరకు అన్ని జిల్లాల్లో పండగ వాతావరణంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వీటిలో రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ పాల్గొనాలని విక్టర్ ప్రసాద్ స్పష్టం చేశారు.

# అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీ వర్కర్స్ ఈ నెల 8న విధులకు హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలోని మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీ వర్కర్స్ ఆంధ్ర ప్రదేశ్ రాజపత్రం (06.01.2024), జీవోఆర్టీ నెంబర్ 2 (మహిళా, శిశు సంక్షేమ శాఖ, 06.01.2024) ప్రకారం జిల్లాలోని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీ వర్కర్స్ జనవరి 8తేదీన అందరూ తమ తమ అంగన్వాడీ సెంటర్లో విధులకు హాజరు కావలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విధించిన గడువు లోపు విధులకు హాజరు కాని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మిని అంగన్వాడీ వర్కర్స్ ప్రభుత్వం తీసుకునే చర్యలకు బాధ్యులు అవుదురని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

# ఆరిపురాల గ్రామంలో బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ



**నందివాడ మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ ఆద్వర్యంలో బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నందివాడ మండలం అరిపిరాల గ్రామంలో గుడివాడ టీడీపి ఇన్చార్జ్ వెనిగండ్ల రాము ఆద్వర్యంలో శనివారం నిర్వహించారు. చంద్రబాబు తీసుకు రాబోతున్న సూపర్ సిక్స్ ఏ విధంగా ఉండబోతోంది అన్నఅంశాన్నితెలుగు దేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. శనివారం అరిపిరాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎం.ఎల్.ఏ రావి వెంకటేశ్వరరావు, పిన్నమనేని బాబ్జిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అన్న విధంగా ఉంది ఇప్పుడున్న పరిస్థితి. చూస్తుంటే అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారు. జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి మాట అలా ఉంచి ప్రజలకు మౌలిక సదుపాయాలు కూడా కరువైయ్యాయన్నారు. రాష్ట్రాన్ని ఇటువంటి కష్టకాలంలో చంద్రబాబు నాయుడు ఒక్కడు మాత్రమే ఆదుకోగలుగుతాడన్నారు. చంద్రబాబుతోనే అభివృద్ధి సాద్యం అవుతుందన్నారు. 2024 ఎన్నికలలో వైసీపిని ఇంటికి సాగనంపి తెలుగు దేశం పార్టీని గెలిపించుకుందామన్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రానున్న రోజుల్లో జగన్ రెడ్డి పనైపోయింది. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ఎదుటే ఎం.ఎల్.ఏలు వైసీపి గుడ్ బై చెబుతున్నారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బలహీన వర్గాలపై దాడులకు తెగబడి ఆపై కేసులు పెట్టి రాష్ట్ర ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తురన్నారు. 2024 ఎన్నికలలో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 16 నియోజికవర్గాలను తెలుగు దేశం పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీ ఆద్వర్యంలో రానున్న రోజుల్లో ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందిస్తామన్నారు. ఈ సందర్భంగా రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైసీపి అధికారంలోకి వచ్చిన తరువాత చెప్పింది ఏదీ కూడా అమలు చేయకుండా నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. గుడివాడలో గడ్డం గ్యాంగ్ ప్రజల ఆస్థులను లాక్కోవటం, పేకాటలు, క్యాసినో, గంజాయి సంస్కృతి తీసుకు వచ్చి అరాచకాలు స్రుష్టిస్తున్నారన్నారు. మళ్ళీ కొడాలి నానిని గెలిపిస్తే భావి తరాల భవిషత్తు అంధకారంలోకి వెళ్ళి పోతుంది. 20 సంవత్సరాలు కొడాలి నాని ఎం.ఎల్.ఏ.గా ఉండి గుడివాడ ప్రజలకు ఏం చేశాడో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో అధికారులు కుర్చీలకు మాత్రమే పరిమితం అయ్యారు, అధికారాలు మొత్తం వైసీపి నాయకుల హస్తగతం అయ్యాయి. ప్రజల ఆస్థులకు భద్రత కరువయ్యింది. సమగ్ర సర్వేల పేరుతో ప్రజల ఆస్థులను దోచుకునే ప్రయత్నం జరుగుతుంది. నవరత్నాలు ఏమైపోయాయో వాటి జాడ లేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వం వానికి పరిపాలన చేతకాక గ్రామాలలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలపై దాడులు చేసి తిరిగి వారిపైనే కేసులు పెడుతురన్నారు.ఎస్సీల ఓట్లతో గద్దెనెక్కి వారిపైనే దాడులకు తెగబడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

